నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం
15 జూన్ 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల



- కూటమి నేతల కృషితోనే ఘన విజయం సాధించాం
- రాష్ట్రంలో దుర్మార్గపు పాలన అంతమొందింది
- ప్రజలకు మంచి పరిపాలన అందిస్తాం
- మంత్రి గొట్టిపాటికి కూటమి నేతల ఘన స్వాగతం
- పొట్టిశ్రీరాములు, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు

# అద్దంకి ప్రజలకు అందుబాటులో ఉంటా: మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: తాను మంత్రి అయినప్పటికీ అద్దంకి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారి అద్దంకి పట్టణానికి శుక్రవారం వచ్చారు. ముందుగా పాత బస్టాండ్ సెంటర్ వద్ద మంత్రి గొట్టిపాటికి తెదేపా, భాజపా, జనసేన నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఘనస్వాగతం పలికారు. భారీ ఎత్తున బాణసంచా కాల్చారు. వేదమంత్రాలు నడుమ ఘనంగా స్వాగతం పలికారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు అర్పించారు. ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు.



అనంతరం స్థానిక కామేపల్లి కళ్యాణ మండపంలో కూటమి శ్రేణులతో సమావేశమయ్యారు.

**ప్రజలకు సుపరిపాలన అందిస్తాం**

రాష్ట్రంలో దుర్మార్గపు పాలన అంతమైందని ఇకపై ప్రజలకు సుపరిపాలన అందిస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ముందుగా తన విజయానికి కారణమైన కూటమి నేతలకు కార్యకర్తలకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.అద్దంకి నియోజకవర్గానికి సంబంధించి గతంలో ఎవరికీ రానంత మెజారిటీ తనకు వచ్చిందని, 25 వేల మెజారిటీ రావడం అనేది చిన్న విషయం కాదని. అదంతా తన ఘతన కాదని, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కార్యకర్తలు అందరి సహకారంతో సాధ్యపడిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

మిగతా 3లో



# ప్రకాశం మంత్రులకు కీలక శాఖలు

**విద్యుత్ శాఖ మంత్రిగా గొట్టిపాటి రవికుమార్**

**సాంఘిక సంక్షేమ మంత్రిగా డాక్టర్ స్వామి**

**భవిష్యత్తు ప్రయోజనాల రీత్యా కీలక శాఖలు**

సూర్యప్రతినిధి, ఒంగోలు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రివర్గంలో ఉన్న వారికి పోర్టుపోలియోలు కేటాయించారు. ఈనెల 12న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో 24 మందికి మంత్రులుగా అవకాశం కల్పించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి రాష్ట్ర మంత్రి వర్గంలో తమ బెర్త్‌ను పొందారు. అయితే శుక్రవారం ముఖ్యమంత్రి మంత్రులకు తమ శాఖలను కేటాయించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు విద్యుత్తు శాఖ, మరో మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామికి సాంఘిక సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమం, సచివాలయం, విలేజ్ వాలంటీర్ వ్యవస్థలకు మంత్రిగా ప్రకటించారు. శాఖలలో కీలకమైన విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటికి ప్రకటించడంతో రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు, గత ప్రభుత్వంలో విద్యుత్ కొనుగోళ్లు వంటి వాటిపై లోతైన విచారణతో పాటు ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో మద్దతుగా ఉండేలా నిబద్ధత కలిగిన గొట్టిపాటి రవికుమార్‌కు ఆ శాఖను కేటాయించినట్లు తెలుస్తుంది. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామికి సాంఘిక సంక్షేమం కేటాయించడంపై చంద్రబాబు నాయుడు భవిష్యత్తులో ఎస్సీ, ఎస్టీ వర్గాలను తమ వైపు మరలేందుకు వారి సమస్యల పరిష్కారానికి మంత్రి స్వామిపై పెద్ద బాధ్యత పెట్టినట్లు అయ్యింది. మంత్రి స్వామి ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలతో పాటు అనేక వర్గాల ప్రజలను ఒక తాటిపైకి తీసుకొని వచ్చేందుకు వ్యూహాత్మంగా మంత్రుల శాఖలను కేటాయించినట్లు తెలుస్తుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి మంత్రులుగా గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఉండటంతో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అభివృద్ధి శరవేగంగా కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# అయిదు సంతకాలతో సుపరిపాలన ప్రారంభం

- చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో అన్ని వర్గాల ప్రజల్లో ఆనందోత్సవం
- ఉమ్మడి ప్రకాశం జిల్లాకు రెండు మంత్రి పదవులు ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు
- మీడియా సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ అన్నారు. ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు డా.నూకసాని బాలాజీ, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మొగల్ కాలేషా బేగ్, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దార్నాసి బ్రహ్మానందం, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గుమ్మా గంగరాజుతో కలిసి శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.నూకసాని బాలాజీ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు పదవి స్వీకరించిన తర్వాత, పేదవారు, వ్యాపారస్తులు రైతులు, కార్మికులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సహాలతో ఉన్నారని ఇచ్చిన



ఎన్నికల హామీల్లో భాగంగా చంద్రబాబు నాయుడు 5 సంతకాలు చేసి పరిపాలన ప్రారంభించడం జరిగిందని అన్నారు. మెగా డీఎస్సీ పేరుతో 16,347 ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టారు. ప్రజల ఆస్తిని కబ్జా చేసుకునే విధంగా, ప్రజల ఆస్తులుకు రక్షణ లేని ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను జగన్ మోహన్ రెడ్డి తీసుకుని వచ్చారు. అలాంటి చట్టాన్ని రద్దు చేస్తూ చంద్రబాబు రెండవ సంతకం చేశారు. ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీ ప్రకారం అధికారం చేపట్టగానే

మిగతా 3లో

**బాపట్లకు అవినీతి లేని పాలన అందిస్తా: ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ** 8లో..

**నూతన హంగులతో బాపట్ల రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తాం: ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్** 8లో..

## సూర్యలంక ఎయిర్ ఫోర్స్‌స్టేషన్‌లో ప్రపంచ రక్త దాతల దినోత్సవం




బాపట్ల మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సంస్థ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవ కార్యక్రమం ఎయిర్ ఫోర్స్ స్టేషన్, సూర్యలంక నందు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో పనిచేసే ఉద్యోగులు పోల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రములో భాగంగా జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నియంత్రణాధికారి డాక్టర్ .సి.వి. రమాదేవి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం చాలా అవసరం అని,రక్తదానం చేయడం ద్వారా సేకరించిన రక్తం ఆపద సమయాలలో అవసరం అయినా వాళ్లకి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎన్ఎంఓ డాక్టర్ సాధిక్,ఏపీసాక్స్ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ జానీ భాష, బ్లడ్ బ్యాంకుమెడికల్‌ఆఫీసర్ డాక్టర్ స్టీఫెన్,ల్యాబ్ టెక్నీషియన్స్, సిబ్బంది, స్థానిక టీఐ ఎన్జిఓ గ్రామసిరి ప్రోగ్రామ్ మేనేజర్ వెంకట్రావు పాల్గొన్నారు.

## 104 వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి



కొల్లూరు మేజర్‌న్యూస్: కొల్లూరు మండల పి.హెచ్.సి ల పరిధిలోని నిర్వహిస్తున్న 104సేవలు సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య తెలిపారు శుక్రవారం తిపలకట్ట గ్రామంలో 104 వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, హెచ్ బి, ఆర్ బి ఎస్, బిపి, పలు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించారు.హెూమ్ విసిట్స్ లో భాగంగా మధ్యాహ్నం వేళలో ఇంటికి వెళ్లి చూడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి రాఘవశ్రీ, ఏఎన్ఎం అరుణ, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసరావు, ఆశా వర్కర్లు ధనలక్ష్మి, రాణి, సరళ, 104 సిబ్బంది కుటుంబరెడ్డి, రవి వరప్రసాద్ పాల్గొన్నారు, రేపు అనగా శనివారం అనంతవరంలో 104వైద్యశిబిరం జరుగుతుందని తెలిపారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన బిజేపి యువ మోర్చ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ యువ మోర్చ పట్టణ అధ్యక్షులు నాలం నరేష్ యువ మోర్చా కార్యకర్తలు ఎన్డీఏ కూటమి అభ్యర్థి శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ను శుక్రవారం దుశ్యాలవాతో ఘనంగా సత్కరించారు. నాలం నరేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో దేశాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ బాపట్ల ను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రసాద్,సుజిత్, రాము, శ్రీను, మోహన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెలమూడి మహా క్షేత్రంలో వార్షిక అనందోత్సవాలు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం జిల్లెలమూడి గ్రామంలో 12, 13, 14,తేదీలలో మాతృశ్రీ అనసూయ దేవి శ్రీ చరణ సన్నిధిలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వార్షిక అనంతోత్స వాలు వైభవంగా జరిగాయి. శుక్రవారం సహస్ర ఘట్టాభిషేకం, అమ్మవారికి పాలా భిషేకం శాస్త్రోక్తంగా రుత్వికులు నిర్వహించారు. వరుణ దేవుని కృపతో ఈశ్వరాను గ్రహంతో అమ్మవారి చల్లని చూపులతో చెరువులు, బావులు, నదులు, మంచినీటితో పుష్కలంగా నిండి ఉండటానికి మనం చేసే వేదోత్తమైన కార్యక్రమము సహస్ర ఘట్టాభిషేకం. అనంతరం సాయంత్రం వాత్సల్యాల యంలో లక్షమల్లెలతో పూలంగి సేవ జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు, విశ్వ జననీ పరిషత్ సభ్యులు,చైర్మన్ వీఎస్ఆర్ మూర్తి పాల్గొన్నారు.

## గ్రామ కొలుపులు మహోత్సవం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం శీలం వారి పాలెంలో వేంచేసి యున్న మహా లక్ష్మమ్మ కొలుపులు 14-06-2024 నుండి 20-06-24 వరకు మహాలక్ష్మమ్మ కొలుపులు జరుగును. శుక్రవారం ఉదయం గడియార స్తంభం సెంటర్లో ఉన్న పోలేరమ్మ తల్లికి మహిళలు పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయడం హర్షనీయం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రజల ఆస్తులకు ప్రమాదకరమైన ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయడం హర్షనీయమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు అన్నారు.శుక్రవారం భట్టిప్రోలు లోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి తీసుకువచ్చిన దుర్మార్గమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు చట్టాన్ని ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారాచంద్రబాబు నాయుడు ఆ చట్టాన్ని రద్దు చేస్తూ సంతకం చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. పేదలు, రైతులు, ప్రజలు రూపాయి రూపాయి కూడబెట్టుకుని సంపాధించుకున్న ఆస్తులను దోపిడీ దారులు దోచుకునేందుకు అనుకూలంగా ఉన్న ఈ చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాదులు మూడు నెలలకు పైగా రాష్ట్రంలో కోర్టు విధులను బహిష్కరించి పలు రూపాలలో ఆందోళనలు చేసిన విషయాన్ని నాగాంజనేయులు గుర్తు చేశారు. సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ ఫించన్ ను మూడు వేల నుంచి నాలుగు వేలకు దివ్యాంగుల ఫించన్ ను రూ 6 వేలకు పెంచడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేస్తారని బాలాజీ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో సిపిఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# హమాలి కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే పరిష్కరించాలి: బత్తుల శామ్యూల్



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం బాపట్ల సిపిఐ ఆఫీసు నందు తాత ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిధిగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బాపట్ల జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ పాల్గొనడం జరిగినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో హమాలీలు మే నెలలో చేసిన ఎత్తుడు ,దించుట కూలీ పైకము ఈనాటి వరకు వారికి అందలేదని కార్మికులు చేసిన పనికి కూలి లేనందువలన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని మాట్లాడుట జరిగింది. అదే విధంగా జిల్లాలోని హమాలీ కార్మికులకు యూనిఫారం గుడ్డ ఇచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న వారికి కుట్టుగూలు పైకం మాత్రం ఈనాటి వరకు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు .ఇటీవల కాలంలో ఎమ్మెల్సీ పాయింట్లు నందు ఉన్న రేషన్ షాపులను ప్రక్క ఎమ్మెల్సీ పాయింట్లు కు మార్చి కూలీల బ్రతుకుతెరువుకు ఆటంకం కలిగించారని అన్నారు.కనుకపాత పద్ధతిలో ఉన్న రేషన్ షాపులను యధావిధిగా కొనసాగించాలని మాట్లాడారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దరిమిలా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సివిల్ సప్లై కార్మికులు కొన్ని సంవత్సరాలు తరబడి పని చేస్తున్నందున వారిని నాలుగవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి తగిన రక్షణ కల్పించాలని అదేవిధంగా ఈ సంవత్సరం జనవరి ఒకటి నుండి వారి కూలి రేట్లు పెంచవలసింది ఇప్పటివరకు పెంచనందున నూతన ప్రభుత్వం వెంటనే వారికి ఎత్తుడు దించుట కూలీ రేట్లు, ఇతర అలవెన్సులను పెంచి కొత్త అగ్రిమెంటు చేయాలని తద్వారా కార్మికుల మన్ననలను పొందాలని,అన్ని రంగాల అసంఘటిత కార్మికులను ప్రభుత్వం గుర్తించి పెరిగిన నిత్యవసర రేట్లు ప్రకారం జీతభత్యాలు సవరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాచి పైడయ్య,జిల్లా ఉపాధ్యక్షులు కర్ర రవిబాబు, బాపట్ల ఎమ్మెల్సీ పాయింట్ నాయకులు, చీరాల ఎమ్మెల్సీ పాయింటు అధ్యక్ష కార్యదర్శులు,రేపల్లె ఎమ్మెల్సీ పాయింటు జిల్లా నాయకులు పాల్గొనుట జరిగింది. జిల్లాలోని ప్రధాన సమస్యలపై జిల్లా పౌరసరఫరాల డియమ్‌కు మెమోరాండం అందజేశారు.



## రక్తదానానికి మించిన దానం మరొకటి లేదు: ముప్పలనేని

బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో 14/06/2024 న ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా కళాశాల ఎన్ ఏస్ ఏస్, ఎన్ సి సి రెడ్ క్రాస్ సొసైటీ, బాపట్ల వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ను బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు రక్త దానానికి మించిన గొప్ప దానం మరొకటి లేదని అన్నారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సాహంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రతివారికి ఆదర్శంగా నిలుస్తుంటం చాలా గొప్ప దాతృత్వం అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ కే నజీర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి. నిరంజన్ బాబు మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో 111 మంది పైగా విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేసి తమ దాతృత్వమును తెలిపారు. రక్తదానం చేసిన విద్యార్థులకు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ జాయింట్ సెక్రటరీ హరి పద్మ ప్రసాద్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజా, కె రాజేంద్ర, వై శృతి, వాణి, అధ్యాపకులు, వివిధ విభాగపు అధిపతులు, విద్యార్థులు, రేపల్లె ఏరియా వైద్యశాల సిబ్బంది, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేశారు.

## మట్టిఖర్చులకు నగదు అందజేత

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం పేరలి గ్రామం మల్లెలవారి పాలెంకి చెందిన మొద్దు కృపమ్మ ,పడమర యదవపాలెంకు చెందిన దబ్బకుటి సీతామహాలక్ష్మీ మరణించారు.పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డా. పేరలి బాలకృష్ణమూర్తి సహాయ సహకారంతో కో ఆర్డినేటర్ పేరలి శ్రీనివాసరావు గేర. ఏసుబాబు గారి చేతుల మీదుగా మట్టి ఖర్చుల నిమిత్తం 5000 చప్పున ఇరు కుటుంబాల వారికి అంద జేశారు. ఈ కార్యక్రమంలో కాగిత విజయ రాజు, వడ్లమూడి మల్లిఖార్జున్, మద్దిబోయిన బుల్లియ్య, కాగిత మర్తమ్మ, దాసరి చిన్నా,మిక్కిలి రవి,మల్లెల సత్యం, బాలకృష్ణ,ఏపురి జక్రయ్యా , గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజలకిచ్చిన మాట అమలు చేస్తున్న సిఎం చంద్రబాబు: తూనుగుంట్ల

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజలకిచ్చిన ముఖ్యమైన వాగ్దానాలలో ఐదు హామీల అమలకు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెను వెంటనే ఐదు ఫైళ్లపై సంతకాలు చేసి,అమలుకు శ్రీకారం చుట్టి,చేతల ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా మిగులుతారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా కొనియాడారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సాయిబాబా మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించి,ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, అవ్వ తాతల పెన్షన్ రూ.3వేల నుండి రూ.4వేలకు పెంపు,పేద ప్రజలకు ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు,యువతకు నైపుణ్యాభివృద్ధి పెంపొందించే నైపుణ్య గణన ఫైళ్లపై సంతకాలు చేసి ఇచ్చిన ప్రధాన హామీల అమలుకు మాట నిలబెట్టుకున్నారని సాయిబాబా అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు మార్కు సుపరిపాలన ప్రారంభమైందని, దేశ విదేశాల్లోని పెట్టుబడుదారులు రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఆసక్తి చూపుతున్నారని,రూ 50 వేల కోట్ల భారీ పెట్టుబడితో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటు చేయబోతున్న రిఫైనరీ ప్రాజెక్టు రాష్ట్రానికి సాధించే దిశలో ప్రయత్నాలు ప్రారంభమగుట రాష్ట్రానికి శుభసూచకంగా సాయిబాబా పేర్కొన్నారు.ఈ దశలో మరిన్ని పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని సాయిబాబా ఆశాభావం వ్యక్తం చేశారు.సమావేశంలో టిడిపి,జనసేనపార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థికి నగదు ప్రోత్సాహం అందజేత



అమృతలూరు (భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా మంచి ఫలితాలు సాధిస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనపర్తి నిరీక్షణరావు పేర్కొన్నారు, అమృ తలూరు గ్రామానికి చెందిన టి.అఖిల ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించి కాలేజీలో ప్రథమ స్థానంలో నిలిచిన అఖిలకు ప్రోత్సాహకంగా అమృతలూరు మండలం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తి నిరీక్షణరావు శుక్రవారం ప్రోత్సహ కాన్ని అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని మెచ్చుకుని సూచనలు సలహాలు అందజేశారు. ఆయనతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## గోవులను అక్రమంగా తరలిస్తే కఠినచర్యలు:డిఎస్పీ




మార్కాపురం, మేజర్‌న్యూస్: ఈనెల 17న జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా గోవులను వధించరాదని, గో చట్టాన్ని ఎదిరించి గోవులను వధించిన, అక్రమ రవాణా చేసిన అట్టి వారిపై గో చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకాశం జిల్లా మార్కాపురం డీఎస్పీ బాలసుందర్రావు హెచ్చరించారు. డివిజన్ స్థాయిలో కొమరోలు, గిద్దలూరు, పుల్లలచెరువు, దోర్నాల, పలుచోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. చట్టరీత్యా కాకుండా అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకునేందుకు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డివిజన్ స్థాయిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగను ప్రశాంతమైన వాతావరణంలో సుఖ సంతోషాలతో నడుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు ఉన్నారు.



## రాష్ట్రస్థాయి సీనియర్స్ రగ్బీ పోటీలకు హైవెండ్ హైస్కూల్ క్రీడాకారుడు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: 9వ రాష్ట్రస్థాయి రగ్బీ పురుషుల పోటీలకు హైవెండ్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థి వారి వెంకట తరుణ్ రెడ్డి బాపట్ల జిల్లా స్థాయి పోటీలలో అత్యంత ప్రతభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనాడని హైవెండ్ హైస్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ బొడ్డుసాయి మహేంద్రబాబు అన్నారు. ఈ నెల 15 నుంచి 16 వరకు బాపట్ల జిల్లాలోని పిట్టలవానిపాలెం మండలం ఖాజిపాలెం కెవిఆర్&ఎంకెఆర్ డిగ్రీ కళాశాలలో జరిగే రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొంటారని డైరెక్టర్ పెదమల్లు చాందిని తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం వారి వెంకట తరుణ్‌రెడ్డిని చైర్మన్ పెదమల్లు ఉదయచంద్రరారావు, డైరెక్టర్ చాందిని, ఎండి సాయి మహేంద్రబాబు, ఉపాధ్యాయులు లక్ష్మి ప్రసన్న, శివగోపి రాజు, రఫి,రహీం, షర్మిల బేగం, రామలక్ష్మి, నేహాప్రత్యేకంగా అభినందించారు

## సచివాలయ సిబ్బంది పనితీరుపై ఉన్నత అధికారులు దృష్టి సారించాలి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో గల సచివాలయాల్లో ఉద్యోగ సిబ్బంది పనితీరును ఉన్న స్థాయి అధికారులు సక్రమంగా పర్యవేక్షణ చేయకపోవడం వల్ల ఆయా గ్రామాల సమస్యల పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నామని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. కొన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యం సక్రమంగా చేయడం లేదని మరికొన్ని గ్రామాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయక చీకట్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామంలోని అంతర్గత రహదారులకు కనీసం మట్టి కూడా తోలించకుండా పలు గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్య దర్శులు వారి వ్యక్తిగత పనులకు ఇచ్చిన ప్రాధాన్యత గ్రామ ప్రజల సమస్య ల పట్ల దృష్టి సారించడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆవేదనతో ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా డివిజనల్ పంచాయితీ అధికారి, మండల పరిషత్ అధికారి,స్థాయి అధికారులు, గ్రామాలు పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పలు గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మంత్రి గొట్టిపాటిని కలిసిన మండల మహిళా నేతలు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ను మనలానికి చెందిన మహిళ టిడిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆశిస్తున్నామని బాపట్ల పార్లమెంటు టిడిపి మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి నాగు బో తు సుజాత మండల మహిళా టిడిపి అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ గౌసియా కొలసాని లీలావతి గుమ్మ జ్యోతి తదితరులు నాగు బోతు సుజాత ఆధ్వర్యంలో కలిసి మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## త్రాగునీరు సమస్యలను వెంటనే పరిష్కరించాలి : ఎంపీడీవో

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్:స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కనిగిరిశాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.లలిత ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శిలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, అగ్రికల్చర్ అసిస్టెంట్లకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నందు ఎమ్మెల్యే ఆదేశించినట్టుగా ప్రజలకు త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా చేయడం, రైతులకు హార్టికల్చర్ పంటల గురించి అవగాహన కల్పించడం, ప్రోత్సహించడం, జాతీయ ఉపాధి హామీ పథకము ద్వారా ప్రజలకు ఉపాధి కల్పించడం వంటి విషయాలను చర్చించారు.

## సామా సుబ్బారావుకు ఆత్మీయ సత్కారం



ఒంగోలు, మేజర్‌న్యూస్:సాధారణ ఎన్నికలు 2024లో భాగంగా ట్రైనింగ్ మేనేజ్మెంట్‌కు నోడల్ అధికారిగా నియమించబడిన సామా సుబ్బారావు విశిష్ట సేవలను పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టర్‌చే సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా వారు డైట్ మైనంపాడులో సీనియర్ లెక్చరర్‌గా ఇన్చార్జి ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నదున వారికి డైట్‌లోని అధ్యాపక అధ్యాపకేతర బృందంచే ఆత్మీయ సత్కారం శుక్రవారం డైట్ మైనంపాడులో జరిగింది. ఈ సందర్భంగా సంస్థలోని అధ్యాపకులైన ఆర్. శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికలలో సుబ్బారావు చేసిన విశేష కృషికి ఈ అవార్డు నిదర్శనమని తెలియజేశారు. అనంతరం సంస్థలోని మరొక అధ్యాపకుడైన ఎం.రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సుబ్బారావు ఒక ప్లానింగ్‌తో అలాగే ఒక కమిట్మెంట్‌తో ఎన్నికలను సజావుగా జరపడానికి కావలసిన అన్ని ఏర్పాట్లను చేయడంలో తన వంతు కృషి జరిపారని కొనియాడడం జరిగింది. అలాగే జూనియర్ అసిస్టెంట్ శివలీల మాట్లాడుతూ సుబ్బారావుకి ఈ అవార్డు రావడం మన డైట్‌కు అవార్డు వచ్చినంత ఆనందంగా ఉందని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత సామా సుబ్బారావుని సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహీత సామా సుబ్బారావు తన స్పందనను తెలియజేస్తూ ఈ అవార్డు తనకు రావడానికి సహకరించిన అందరికీ తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థలోని అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, చాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎరిక్షన్ బాబు సమక్షంలో నాగరాజు పుట్టినరోజు వేడుకలు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: రాష్ట్ర టీయన్‌యస్ఎఫ్ కార్యనిర్వహక కార్యదర్శి నాగరాజు జన్మదిన వేడుకలు యర్రగొండపాలెం టీడీపీ పార్టీ ఆఫీస్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త గూడూరి ఏరిక్షణ్ బాబు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పుల్లలచెరువు మండలంలోని పలు గ్రామాల నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు నాగరాజుని సత్కరించారు. నియోజక వర్గ నాయకులు కేక్ కట్ చేసి తినిపించారు. పుల్లల చెరువు మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, పలువురు నాయకులు నాగరాజుకు కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త గూడూరి ఏరిక్షణ్ బాబు, పయ్యావుల ప్రసాద్, కాకర్ల కోటయ్య, పల్లపాటి బాదరయ్య,అనిల్, విరాంజీ, యర్రయ్య, మాజీ ఎంపీటీసీ ఇదెమ్మ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం మెరుగుపడాలి

### – పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్ జశ్వంత్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపడాలని నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు ఆదేశించారు. శుక్రవారంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను శానిటరీ సూపర్‌వైజర్లతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ముందుగా ఓల్డ్ బైపాస్ రోడ్ వుడ్ కాంప్లెక్స్ రోడ్డు, బై పాస్ రోడ్ తూర్పు, పడమర వైపుల సర్వీసు రోడ్లను, ఎస్.ఎస్ ట్యాంక్ 1 నుండి సంఘమిత్ర వరకు ఇరువైపుల పారిశుద్ధ్య పనులను పరిశీలించిన పలు ఆదేశాలు ఇచ్చారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ 1 నుండి సంఘమిత్ర హాస్పటల్ వరకు ఉన్న నీటి కాలువ నుండి తీయబడిన గుర్రపు డెక్కను ఇతర వ్యర్ధములను నీటి పారుదల శాఖ ఏగ్జిక్యూటివ్ ఇంజినీర్ తొలగించారు.





## అద్దంకి ప్రజలకు అందుబాటులో ఉంటా

**మొదటి పేజీ తరువాయి** 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ ఫైల్ మీద తొలి సంతకం చేశారని. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తూ ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు-రెండో సంతకం చేయడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా సామాజిక పింఛన్లు రూ.4 వేలకు పెంచుతూ మూడో సంతకం, ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు పునరుద్ధరిస్తూ నాలుగో సంతకం, యువతలో నైపుణ్యాలు గుర్తించి వారికి బంగారు భవిష్యత్తు అందించేందుకు స్కిల్ సెన్సస్ అయిదో సంతకం చేశారని తెలిపారు.

### సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన



రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ళుగా ఎన్డీయే కూటమి పాలన సాగుతుందని స్పష్టం చేశారు. మేము నిర్మించుకున్న వ్యవస్థలే మాకు విజయం చేకూరుస్తాయన్న వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు ఎందుకు తిరస్కరించారో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. హేళన చేసిన వైకాపా 11 సీట్లకే పరిమితమై ప్రతిపక్ష హోదా కూడా దక్కని స్థితికి చేరుకుందన్నారు. అద్దంకి పట్టణ, నియోజకవర్గ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో స్పష్టమైన ప్రణాళికలు తమ వద్ద ఉన్నాయన్నారు. తాను విజయం సాధించిన వెంటనే 4వ తేదీ నుంచే కార్యచరణ చేపట్టడం జరిగిందన్నారు. చెత్తపన్ను రద్దు చేయడం జరిగిందని, అదే విధంగా విద్యుత్ భారాలు తగ్గించేందుకు శాఖ బాధ్యతలు చేపట్టిన వెంటనే ఒక మంచి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమన్నారు. కేంద్రంలో టీడీపీ, జనసేన పార్టీలు కీలక పాత్ర పోషించనున్నాయన్నారు. వైకాపా వారిలా అధికార దుర్వినియోగం చేయమని స్పష్టం చేశారు. పదవులు, అధికారం తమకు కొత్త కాదన్నారు. తమకు ఇలాంటి విజయాన్ని అందించిన ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు. ఇది ప్రజల విజయంగా ఆయన అభివర్ణించారు. గత ఐదేళ్లుగా అన్ని వ్యవస్థలను విధ్వంసం చేశారన్నారు. కనీసం బతికేందుకు కూడా వీలులేకుండా వైకాపా వారు చేశారని ఆయన ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారన్న అన్నింటినీ సరిదిద్దుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ప్రజలు తమకు ఇచ్చిన అధికారాన్ని సేవగానే భావిస్తామన్నారు. అధికారంలోకి వచ్చామని ఆనంద పడబోమని, ఇది ఒక బాధ్యతగా గుర్తించి ఈ రాష్ట్రాన్ని గాడిన ఎలా పెట్టాలన్న దానిపై దృష్టి పెడతామన్నారు. తాము చెప్పిన సూపర్ సిక్స్ హామీలకు ప్రజలు విశ్వసించి అఖండ విజయం అందించారని హామీలు నేరవేర్చుతామని, ప్రజలు ఇంతటి విస్పష్టమైన తీర్పును గతంలో ఎన్నడూ ఇవ్వలేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పలు ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై మంత్రి గొట్టిపాటికి శుభాకాంక్షలు తెలిపారు.

## అయిదు సంతకాలతో సుపరిపాలన ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి** వృద్ధుల పెన్షన్ ను 4వేలుకి పెంచుతూ దస్త్రంపై చంద్రబాబు సంతకం చేశారు. జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక దుర్మార్గంగా పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్ రద్దు చేశారు. పేదలకు, రైతు కూలీలకు, కూలీలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్ పునరుద్ధరణకు చంద్రబాబు సంతకం చేశారు. ప్రజలను తమ బిడ్డలుగా రాష్ట్రాన్ని కుటుంబంగా భావించే చంద్రబాబు లాంటి వారు మాత్రమే చేయగలరు. చదువుతో పాటు వృత్తి నైపుణ్యం కూడా అవసరం. ఎవరికి ఎందులో నైపుణ్యం కావాలో తెలుసుకోవటమే ఈ నైపుణ్య గణన ద్వారా వృత్తి నైపుణ్యంలో సిద్ధహస్తులను చేస్తారని తెలియజేశారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని అందరూ ఎగతాళి చేసేవారు. టిడిపి అధికారంలోకి వచ్చాక అందరి నోర్లు మూసుకుపోయాయి అని అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు రాష్ట్ర స్థాయి క్యాబినెట్ హోదా కలిగిన రెండు మంత్రి పదవులను కేటాయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో బిజెపి అన్ని సహాయ సహకారాలు తెలుగుదేశం పార్టీకి అందించి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తుందని తెలియజేశారు. రాష్ట్రాన్ని కాపాడింది ప్రజలే అని, గతంలో ఆలోచించకుండా వేసిన ఓటు రాష్ట్రాన్ని నాశనం చేస్తే నేడు వేసిన ఓట్లు రాష్ట్రాన్ని గాడిలో పెట్టాయి అని అన్నారు. ఈ పత్రికా సమావేశ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా అధికార ప్రతినిధి మొగల్ కాలేషా బేగ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ధార్నాసి బ్రహ్మానందం, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గుమ్మా గంగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి స్వామిని కలిసిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ సంఘం నేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర సచివాలయం, వాలంటీర్ శాఖా మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయులుని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ అజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరిం చారు. చర్చించిన అంశాలు నోష్నల్ ఇంక్రిమెంట్లు, నాలుగు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను మొదటి ప్రమోషన్ ద్వారా కనీసం సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ కు తగ్గకుండా మార్పు చేయాలని, అరియర్స్ విషయం, అన్నీ కేటగిరీల వారికి ప్రమోషన్లు కల్పించాలని, సచివాలయ ఉద్యోగులపై జాబ్ చార్ట్‌కు సంబంధం లేని పనులను తొలగించి పని ఒత్తిడి తగ్గించడం. సచివాలయ యూనిట్‌గా ఒకే అధికారి ద్వారా సింగిల్ మానిటరింగ్ పద్ధతి తీసుకొని రావాలని, సరెండర్ లీవ్స్ విషయం, మరణించిన సచివాలయ ఉద్యోగులకు మట్టి ఖర్చులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వారు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తొలగించినందున గ్రామ సర్వేయర్ల పరిస్థితి అయోమయంగా మారిందని తెలుపగా మంత్రి ఏ గ్రామ సర్వేయర్ కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని రాష్ట్రంలో వారు చేయవలసిన పనులు ఇంకా మరెన్నో ఉన్నాయని వారు తెలిపారు. అలాగే గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అందరికీ తగు న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వ్యవస్థ మరింత పటిష్ఠం అవుతుందని ఆందోళన అక్కర్లేదని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గునిపే రాజేష్, రాష్ట్ర కోశాధికారి పాండురంగ, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాడుగుల రాజేష్, ఇతర రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రం సందర్శన

### చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం అక్కయ్యపాలెం రైతు భరోసా కేంద్రం నందు ఖరీఫ్ 2024 మండల స్థాయి వ్యవసాయశాఖ సిబ్బంది(ఆర్‌బికె), ఇన్ పుట్ డీలర్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్యని ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరిగినది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వ్యవసాయ శాఖ ఎలా పనిచేస్తుందో తెలుసుకొని వారి పనితీరును ఇంకా మెరుగు పరుచుకొని పని చేయాలని సూచించారు. ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు అందుబాటులో ఉంచాలని,రైతులకు ఏ ఇబ్బంది కలగకుండా వ్యవసాయ శాఖ సిబ్బంది పనిచేయాలని ఆయన



కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రామకృష్ణ చీరాల, వేటపాలెం మండలంలో సాగు చేసే విస్తీర్ణం సాగు చేసే పంటలు వివిధ అంశాల గురించి తెలియజేశారు. అలాగే చీరాల వ్యవసాయ సహాయ సంచాలకులు నియోజకవర్గస్థాయిలో పండే ప్రథమ పంటల గురించి వివరించడం జరిగింది. అలాగే ఉద్యానవన శాఖ గురించి హార్టికల్చర్ ఆఫీసర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిడిఏ విజయనిర్మల మాట్లాడుతూ భూసార పరీక్షలకు సంబంధించి మండలాలకి కేటాయించిన మట్టి నమూనాలు వీలైనంత తొందరగా తీసి పరీక్షకు పంపవలసినదిగా కోరుకున్నారు అంతేకాకుండా డిఏ ఏటిటిసి నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు ఉష, బాలమురళీధర్ నాయక్ మట్టి నమూనాలు ఎలా స్వీకరించాలో క్లుప్తంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, జిల్లా వ్యవసాయ అధికారి రామకృష్ణ, డిడిఏ విజయనిర్మల, చీరాల వ్యవసాయ సహాయ సంచాలకులు ఇఫ్రయం, చీరాల, వేటపాలెం, చిన్నగంజాం మండలాల ఏవోలు, ఏఈఓలు వీహెచ్‌ఏలు, ఏపీసీఎన్‌ఎఫ్ సిబ్బంది, తెలుగుదేశం కార్యకర్తలు, రైతు సోదరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు 5 హామీలపై సంతకాలు అభినందనీయం

కనిగిరి, మేజర్‌న్యూస్: నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజే మెగా డీఎస్సి, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, రూ.4 వేలు పెన్షన్, అన్నా క్యాంటిన్లు పునరుద్ధరణ, నైపుణ్య గణన మీద సంతకాలు చేయడం పట్ల కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృత్ఞతలు తెలియజేశారు. శుక్రవారం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో రైతులు, వృద్ధులు, నిరుద్యోగ యువకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వైసీపి 5 ఏళ్ళ పాలనలో డీఎస్సి పేరుతో మోసం చేసారని నేడు సీఎంగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు తీసుకున్న వెంటనే మెగా డీఎస్సిపై మొదటి సంతకం చేసి మాటల్లో కాకుండా చేతల్లో చూపించడం హర్షణీయమన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లను జగన్ తీసివేశారని నేడు చంద్రబాబు తిరిగి వాటిని పునరుద్ధరించడం జరిగిందన్నారు. టీడీపి హయాంలో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే దానిలో అవకతవకలు జరిగాయని కక్ష పూరితంగా చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టాడని జగన్ కు ప్రజలు ఓట్ల రూపంలో తగిన బుద్ధి చెప్పారని అన్నారు. గత వైసీపి పాలనలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చి ఒరిజినల్ భూమి పత్రాలు జగన్ వద్ద ఉంచుకొని జెరాక్స్ పత్రాలు రైతుల వద్ద ఉంచుకోవాలంట తద్వారా ప్రభుత్వం రుణాలు తీసుకొని రైతులపై



భారం మోపాలని చూసిందన్నారు. నేడు చంద్రబాబు నాయుడు ఆ యాక్టును రద్దు చేస్తూ సంతకం చేయడం శుభపరిణామని తెలియజేశారు. ఈ సంధర్భంగా రైతులు, నిరుద్యోగులు, వృద్దులు సీఎం చంద్రబాబు నాయుడుకు కృత్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర రైతు అధ్యక్షులు రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి, కనిగిరి, సి.ఎస్.పురం, వెలిగండ్ల, హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, బి.వెంగయ్య, ఎమ్.వెంకటరెడ్డి, ఎస్.తిరుపతిరెడ్డి, టీడీపి నాయకులు గుడిపాటి ఖాదర్, బ్రహ్మం గౌడ్, కె.ఇంద్రభూపాల్ రెడ్డి, గోనా ప్రతాప్ తదితరులు ఉన్నారు.

## మీ కష్టాన్ని మరువబోము

### కూటమి కార్యకర్తలతో ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ప్రజలకు అందుబాటులో ఉన్నారు. ఎరిక్షన్ బాబుని కలవడానికి ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన కార్యకర్తలు వందలాదిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అన్న సిద్ధాంతంతో తెలుగువారి ఆత్మగౌరవం కోసం, బడుగు బలహీన వర్గాల రాజకీయ చైతన్యం కోసం అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు అన్ని వేళలా అండగా నిలుస్తోంది కార్యకర్తలే. దేశ రాజకీయ చరిత్రలో అనేక ప్రాంతీయ పార్టీలు ఏర్పడినా అతి తక్కువ సమయంలోనే కాలగర్భంలో కలిసిపోయాయి. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రూ.2లక్షల ప్రమాద బీమా అందించడం దేశంలో మొదటిసారిగా ప్రారంభించాం. ఆర్థిక సమస్యలతో కార్యకర్తల పిల్లల చదువులు ఆగిపోతే వారిని చదివిస్తున్నాం. అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో చికిత్స చేయించుకోలేని స్థితిలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నాం. కార్యకర్తల బిడ్డల వివాహాలకు సాయం, జీవనోపాధికి అండ, సహజ మరణాల సందర్భంలోనూ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్నాం. వాటితో పాటుగా కార్యకర్తలకు వారి పిల్లలకు స్వయం ఉపాధి కల్పించటం, కెరీర్ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ అందించటం, వృతిపరమైన ఉద్యోగావకాశాలు కల్పించటం. అంతర్జాతీయ స్థాయి ఉద్యోగాలు కల్పించటం వంటి వాటికి శ్రీకారం చుట్టాం. రక్త సంబందం లేకపోయినా కుటుంబ సభ్యుల్లా పార్టీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న కార్యకర్తలందరికీ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.







## మార్కాపురం జిల్లా చేయాలి

### ముత్తుములకు జిల్లా సాధన సమితి వినతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురంను జిల్లా చేయాలనే సంకల్పంతో గతంలో 45 రోజులపాటు అనేక ఉద్యమాలు చేసి మార్కాపురం జిల్లా చేయాలని అనేక ధర్నాలు, ర్యాలీలు చేయడం జరిగింది. ఆ సందర్భంలో నారా చంద్రబాబు నాయుడు కూడా జిల్లా చేస్తామని చెప్పి




హామీ ఇవ్వడం జరిగింది. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఈ ధర్నా ర్యాలీలో కూడా పాల్గొని జయప్రదం చేసి ఖచ్చితంగా జిల్లా ఏర్పాటుకు కట్టుబడి ఉంటామని తెలియజేసి అందర్నీ సంతోషింప చేశారు. అందులో భాగంగా మరొకసారి గుర్తుచేయాలని ఉద్దేశంతో శాసనసభ్యులకు మేమోరాండమును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా సాధన సమితి కన్వీనర్ కొండేటి రాజు, అధ్యక్షులు ఫాలుగుల్ల శివారెడ్డి, గౌరవాధ్యక్షులు బాలేశ్వరయ్య, ట్రెజరర్ మురళి, జెఎసి సభ్యులు విజయరామరాజు, శ్రీకాంత్, మహమ్మద్ బాషా, నరసింహ, కొండేటి రాజేష్, నరసాపురం లక్ష్మీ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటిని కలిసిన టిడిపి నాయకులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను మండల టిడిపి నాయకులు శుక్రవారం కలిశారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన గొట్టిపాటి రవికుమార్ అద్దంకిలో పర్యటించారు. ఆయనను జిల్లా టిడిపి నాయకులు బేతపూడి రామరావు, మాజీ సర్పంచ్ బ్రాహ్మయ్య, రాగిపిండి నాగేశ్వర రెడ్డి, డి.మురళి తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం గొట్టిపాటి రవికుమార్ పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.

## డాక్టర్ లలిత్‌ను కలిసిన టిడిపి నేతలు



ముండ్లమూరు, మేజర్ న్యూస్: దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌ను టిడిపి నేతలు మర్యాద పూర్వకంగా దర్శిలోని ఆయన నివాసంలో కలిశారు. ముండ్లమూరు మండల టిడిపి నాయకులు బేతపూడి రామారావు, మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య, రాగిపిండి నాగేశ్వరరెడ్డి, దోద్దాల మురళి తదితరులు కలిశారు. అనంతరం లలిత్ సాగర్‌ను ఘనంగా సన్మానించారు.

# ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ సేవలందించాలి

## ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర







కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రైవేట్ ఆసుపత్రిలో ఎలా వైద్యసేవలు అందిస్తున్నారో అలాగే ప్రభుత్వాసుపత్రిలో కూడా వైద్యం అందించి ప్రజల్లో నమ్మకం కలిగించాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రసనరసింహారెడ్డి తెలియజేశారు. కనిగిరి ప్రభుత్వాసుపత్రిని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సౌకర్యాలు సరిగా లేకపోవడంతో వైద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యాశాలకు డయాలసిస్ కోసం వచ్చే వారికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాత్రి సమయంలో రోగులు దూర ప్రాంతానికి వెళ్లేందుకు వాహన సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గతంలో డయాలసిస్ కేంద్రంలో జనరేటర్ వసతి లేక రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో తిరిగి అలాంటి పరిస్థితి రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. నెఫ్రాలజీ, రేడియాలజీ, మత్తు డాక్టర్‌ని తీసుకొచ్చి వైద్యం అందించేందుకు కృషి చేస్తామన్నారు. మహిళల వార్డులో చిన్న పిల్లలకు ఊయల లేకపోవడం గమనించి ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వాసుపత్రి గదులన్నీ తిరిగి పరిశీలించారు. ఆక్సిజన్, వాటర్ ప్లాంట్ పరిశీలించి వినియోగంలోకి వచ్చేలా చూడాలని ఆదేశించారు. తిరిగి మరోసారి తనిఖీ వచ్చేటప్పటికి రోగులకు అన్ని వసతులు కల్పించాలన్నారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, గోనా ప్రతాప్, బ్రహ్మం గౌడ్, బాలు ఓబులరెడ్డి తదితరులు ఉన్నారు.



## అయిదు హామీలపై సీఎం చంద్రబాబు సంతకం హర్షణీయం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలో సంతనూతల పాడు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తన ఛాంబర్లో నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే ఫైళ్లపై సంతకాలు చేశారు. మెగా డీఎస్సీపై తొలి సంతకం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం, పింఛను రూ.4 వేలకు పెంచే దస్త్రంపై మూడో సంతకం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగో సంతకం, స్కిల్ సెన్సెస్ పై ఐదో సంతకం సీఎం చంద్రబాబు చేశారు. ఈ కార్యక్రమంలో ఆడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, మద్దినేని హరిబాబు, మండవ జయంత్ బాబు, కంకణంపాటి బుజ్జి, వేల్పుల శ్రీనివాసరావు, మండవ గోపి, శీను, అనిల్ పాల్గొన్నారు.



## జాతీయ ప్రతిభ ఉపకార వేతన అర్హత విద్యార్థికి అభినందన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల జాతీయ ప్రతిభ ఉపకార వేతనానికి అర్హత సాధించిన మండలంలోని చెన్నపునాయునిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి సిహెచ్ వెంకట చరణ్ తేజను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కష్టపడి చదివి జాతీయ ప్రతిభ ఉపకార వేతనానికి అర్హత సాధించిన చరణ్ తేజను ప్రతివిద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని అదేవిధంగా విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయిలో రాణించి పాఠశాలకు మంచిపేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యం చాంద్ బాషా, హ్యూమన్ రైట్స్ ప్రతినిధి షేక్ గౌస్ బాషా, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## రూ.6 వేలు పింఛన్ పెంపుపై సంబరాలు

కనిగిరి, మేజర్‌న్యూస్: వికలాంగులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ అమలు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వికలాంగుల పింఛన్లు పెంచుతూ మొదటి సంతకం చేయడంపై వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ళ మల్లికార్జున రావు హర్షం వ్యక్తం చేశారు.వికలాంగులకు పెన్షన్ నెలకు 6000రూపాయలు పెంచడం పై శుక్రవారం కనిగిరి వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నాయకులు సుబ్బయ్య, నాగేశ్వర రావు, శ్రీరామలక్ష్మి, శ్రీనివాసులు రెడ్డి, బీభీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బడి మానేసిన పిల్లలను గుర్తించాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలోని శుక్రవారం ఎస్టీ ప్రాథమిక పాఠశాల పరిధిలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిధిలో అర్హత ఉన్న పిల్లలను అదేవిధంగా బడిమానేసిన పిల్లలను గుర్తించి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్నివసతులు ఉన్నట్లు అదేవిధంగా విద్యార్థుల సంక్షేమానికి విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తల్లిదండ్రులు తమపిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విద్యార్థులకు ఉచితంగా టెస్టు బుక్స్, నోటుబుక్స్, ఏకరూపదుస్తులు, బూట్లు, బ్యాగులు అదేవిధంగా నాణ్యమైన పౌష్టికాహారం ఇస్తున్నట్లు తెలిపి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నతస్థాయిలో రాణించడానికి ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటామని తల్లిదండ్రు లకు అవగాహన కల్పించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది వెంకటరామిరెడ్డి, తోట శ్రీనివాసులు, పొట్టేండ్ల మాలకొండయ్య, అంగన్వాడీ కార్యకర్త మాధవి, స్థానికులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే వేగేశనకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ సైనిక సంక్షేమ సంఘం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గానికి నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మరాజు నీ బాపట్లలోని మాజీ సైనికులు, వీర మహిళలు తో మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలు వాతో సన్మానించి పుష్ప గుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, మాజీ సైనికులు పార్టీలకు అతీతంగా అవినీతి లేకుండా పరిపాలించే పాలకులకు ఎప్పుడూ మద్దతునిస్తారు అని తెలియ జేశారు. శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ మాజీ సైనికులు, వీర మహిళలు రావటం సంతోషదాయకం అని తెలియజేసి, అందరితోనూ ఆప్యాయంగా ముచ్చటించి మాజీ సైనికులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, బాపట్ల అసోసియేషన్ కోశాధికారి పువ్వాడ యల్ల మంద, గుంటూరు జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం ట్రెజరర్ షేక్ అల్లావుద్దీన్, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు, బాలా శివా రెడ్డి, డి వెంకటేశ్వర్లు, సిహెచ్ వి కృష్ణా రావు, స్వాములు, షేక్ కరీ ముల్లా, మర్రి వీరాస్వామి, పీతా సారథి, అబ్దుల్ రజాక్, కె ఆంజనేయులు, రుక్మాధర రావు, రాధాకృష్ణ మూర్తి, పసుపులేటి ప్రసాద్, షేక్ ఖలీల్, వూడా నాగరాజు, పోతురాజు రెడ్డి,వెంకట కృష్ణ రెడ్డి, బసివి రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, మల్లికార్జున్ ప్రసాద్, ఆడే కిషోర్, ప్రసాద్, కావూరి వేంకటేశ్వర రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బొలగాని శ్రీనివాసరావు, ఎయిర్ ఫోర్స్ శ్రీనివాసరావు, మొదలగు మాజీ సైనికులు వీర మహిళలు మాధవి లత, తిరుపతమ్మ, శివభాగ్యం పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కొండయ్యకు వాకర్స్ అసోసియేషన్ శుభాకాంక్షలు

చీరాల, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు మద్దులూరి మాల కొండయ్యకు ఎన్ ఆర్ అండ్ పీఎం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేశారు. స్థానిక కొత్తపేట బైపాస్ పక్కనే ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఎంఎం కొండయ్యకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎంఎం కొండయ్యను సత్కరించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురప్రసాద్, గొడవర్తి సుధాకర్‌రావు, లయన్ మద్దు సుబ్బారావు, శీరాం రమేష్, పూర్ణచంద్రరావు, మామిడాల శ్రీనివాసరావు, గుర్రం బధిరి, మధు, జి రమేష్, స్వామి తదితరులున్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి: కొండయ్య




చీరాల రూరల్, మేజర్ న్యూస్: రక్తం దానం చేసి ప్రతీ ఒక్కరూ ప్రాణ దాతలు కావాలని శాసన సభ్యుడు ఎంఎం కొండయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ఏరియా హాస్పటల్‌లో నిర్వహించిన రక్తదాన శిభిరాన్ని ముఖ్య అతిధిగా హాజరైన ఎంఎం కొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఒక వ్యక్తి ప్రాణాలు నిలబెట్టడమే కాకుండా ఒక కుటుంబాన్ని రోడ్డున పడకుండా చేసినవారమైతామన్నారు. అనంతరం రక్తదానం చేసిన పట్టణ టిడిపి అధ్యక్షుడు గజవల్లి శ్రీను, సురేష్ తదితరులను ఎంఎం కొండయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరిటెండెంట్ సుభాషిణి, టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ముత్తుములను కలసిన బిజెపి నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఉదయం 11 గంటలకు కూటమి అభ్యర్థి శాసనసభ్యులు అశోక్ రెడ్డిని జరిగిన ఎన్నికలలో విజయానికి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి నారాయణ, జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, నియోజక వర్గ ఎస్సీ మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్, పట్టణ జనరల్ సెక్రెటరీ మునగనూరి రామకృష్ణ, జిల్లా మేధో కమిటీ మెంబర్ రెడ్డి మల్లారెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, బీజేపీ నాయకులు రమేష్, సీనియర్ నాయకులు శివపురం రవి కుమార్, పట్టణ బిజెవై ఏం అధ్యక్షులు అలపాటి సాయి చరణ్ పాల్గొన్నారు.



## ముత్తుములను సన్మానించిన వీఆర్వోలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని నూతనంగా గెలుపొందిన గిద్దలూరు ఉమ్మడి కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డిని వీఆర్వోలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.



## గౌరు చరితమ్మ, వెంకటరెడ్డికి అభినందనలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నంద్యాల జిల్లా పాణ్యం నియోజక వర్గం ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థిగా గెలుపొందిన గౌరు చరితమ్మ, గౌరు వెంకటరెడ్డిని రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల వెంకట రమేష్ కుమార్ రెడ్డి, నంద్యాల జిల్లా కిసాన్ మోర్చా ఇన్చార్జి పిడతల రమేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. మాజీ జెడ్పిటిసి, బిజెపి సీనియర్ నాయకులు పిడతల సరస్వతి దంపతులు పాల్గొన్నారు.

# ముత్తుములను సన్మానించిన వీఆర్‌ఏలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: వీఆర్‌ఏల అసోసియేషన్ నాయకులు ఓట్స్ ఆంజనేయులు ఆధ్వర్యంలో గిద్దలూరు నియోజకవర్గం నూతన శాసనసభ్యులైనటువంటి ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి విఆర్‌ఏలు సన్మానించారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో వీఆర్‌ఏలకు జరిగిన అన్యాయాలను గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో డిఏ కూడా తగ్గించి వీఆర్‌ఏల చేత 18 వేల రూపాయలు చెల్లించినామని చెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వం వీఆర్‌ఏలకు న్యాయం చేయాలని కోరిన వీఆర్‌ఏలు. ఎమ్మెల్యే స్పందించి మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీ అందరికీ న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ప్రకాశం జిల్లాలో ఉన్నటువంటి వీఆర్‌ఏ అందరికీ ఈ ప్రభుత్వంలో న్యాయం జరిగే విధంగా యూనియన్ తరపున విచ్చేస్తామని చెప్పి ప్రకాశం జిల్లాలో ఉన్నటువంటి వీఆర్‌ఏల అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేను కలిసిన వారిలో సిహెచ్ శ్రీనివాసులు, దుగ్గిపోగు నాగరాజు, శంకుల అల్లూరయ్య, పుల్లేటి హిమాంబి, పద్మావతి, బికారి వెంకటయ్య, విక్టర్, నరసింహులు, నారయ్య, కాసిం హుస్సేన్, అయ్య బట్టగిరి రంగస్వామి, పిక్కిలి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, కాకర్ల పాండు, దొనపాటి మౌలాలి తదితరులు ఉన్నారు.




## కేంద్రం నియంతృత్వ పాలనా విధానాలు మానుకోవాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం సి.ఎస్.పురం పట్టణంలో స్థానిక నారాయణ స్వామి కాంప్లెక్స్ నందు సిపియం మండల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో సిపియం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు, పలువురు మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల పరిపాలనలో తీసుకున్న ప్రజావ్యతిరేక విధానాలకు విసుగు చెంది ప్రజలు ఇటీవల జరిగిన ఎన్నికల్లో అనుకున్న పార్లమెంట్ స్థానాలు గెలిపించలేదని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా నియంతృత్వ పాలన కార్పొరేట్ సంస్థలకు లబ్దిచేకూరే విధానాలు మానుకుని దేశాభివృద్ధి ప్రజాసంక్షేమం కోసం పాటుపడాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఏర్పడిన తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి ప్రజాసమస్యల పరిష్కారానికి సంక్షేమరంగ అభివృద్ధికి కృషిచేయాలని రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించాలని అన్నారు. ఈ సమావేశంలో ఊసా వెంకటేశ్వర్లు, యస్.తిరుపతి రెడ్డి, యం.రత్నారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బాలనాగయ్య, బి.యేసురత్నం పాల్గొన్నారు.

## ఉపకార వేతనం పరీక్ష రాసేలా పోత్సాహం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాదిలికొండపల్లెలో హిందీ ఉపాధ్యా యులుగా పని చేయుచున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్య ఈ నియోజక వర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చాలామంది విద్యార్థు లను జాతీయ ఉపకార వేతనం పరీక్షకు హాజరయ్యే విధంగా మార్గదర్శకత్వం వహిస్తున్నారు. ఈ పరీక్షను వ్రాయుటకు అవసరమైన మెటీరియల్స్‌ను తన సొంత డబ్బుల ద్వారా ఖర్చు చేసి ఉచితంగా విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ సంవత్సరం గిద్దలూరు నియోజకవర్గంలో తాను మెటీరియల్ అందించిన 5 మంది విద్యార్థులు జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైనారని తెలియజేశారు. ఎక్కువమంది విద్యార్థులు ఈ పరీక్షకు ఎంపిక కావడం తనకు ఆనందాన్ని కలిగించిందన్నారు.

## జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైన పాదిలి కొండపల్లె విద్యార్థులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాదిలి కొండపల్లెలో చదువుకున్న కొమ్ముసూరి విధిత్ కుమార్, వెంకట గురుచరణ్ అనే ఇద్దరు విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైనారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగల రామసుబ్బారెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థు లకు మిఠాయిలు పంచి అభినందిం చారు. ప్రతి సంవ త్సరం తమ పాఠశాల నుంచి ఈ స్కాలర్షిప్‌కు విద్యార్థులు ఎంపికైతున్నారని తెలిపారు. గత 7 సంవత్సరాల నుంచి ఈ పరీక్షను విద్యార్థులు వ్రాయుటకు ప్రోత్సహించడంతో పాటు, అవసరమైన పరీక్ష ఫీజులను, స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందిస్తూ విద్యార్థులకు మార్గదర్శకత్వం, ప్రేరణ, సలహాలు, సూచనలు నిరంతరం ఇస్తూ ప్రధాన పాత్ర వహించిన డాక్టర్ మొర్రి పిచ్చయ్యను అభినందించారు. ఈ పాఠశాలకు డిప్యూటేషన్‌పై వచ్చిన ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 5 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం రూ.12వేలు చొప్పున రూ.60వేలు విద్యార్థుల బ్యాంకు ఖాతాలో జమ కానున్నాయని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.



## అశోక్‌రెడ్డిని సన్మానించిన సచివాలయం సిబ్బంది

గిద్దలూరు, మేజర్‌న్యూస్ గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా ముత్తుముల అశోక్ రెడ్డి నూతనంగా గెలుపొందిన గిద్దలూరు ఉమ్మడి కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డిని నల్లబండ వార్డ్ సచివాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసిన శుభాకాంక్షలు తెలిపారు.

# వ్యర్థాలను తగ్గించి పర్యావరణాన్ని కాపాడండి

కొమరోలు, మేజర్‌న్యూస్: వ్యర్థాలను తగ్గించి పర్యావరణాన్ని ప్రకృతిని కాపాడుదామని ఏపీ ఎన్జీసి మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి కే.సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏకో క్లబ్ ఫర్ మిషన్ లైఫ్‌లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యర్థాలను తగ్గించడంపై అవగాహన కార్యక్రమం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ వ్యర్థాలను సరైన విధానంలో సేకరించడం, పొడి చెత్త, తడి చెత్త వేరుపరచడం, పునర్వినియోగానికి వీలైనటువంటి పదార్థాలను వేరు పరిచి ఉపయోగించుకోవాలని, అలాగే ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడటంలో విద్యార్థులు ముందుండాలని తెలియజేశారు. అనంతరం సైన్స్ గ్రీన్ టీచర్ విశ్వరూపం ఫిజిక్స్ టీచర్ రహమత్ మాట్లాడుతూ ఇల్లు పాఠశాలలు కార్యాలయాలు దేవాలయాలు, రహదారాలు వెంబడి వ్యర్థాలు లేకుండా చూసుకోవడం ఉన్న వ్యర్థాలను, ఎరువుల రూపంలో మార్చుకోవడం తెలుసుకోవాలన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా వ్యక్తిగత వ్యర్థాలు అన్నింటినీ ఒకచోట చేర్చి, కాలుష్యాన్ని తగ్గించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయనిర్మల, మహాదేవి, నిర్మల కుమార్, విజయ్ కుమార్, మహేందర్ రెడ్డి, యోగా ఇన్స్ట్రక్టర్ ఈశ్వర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.






## వృద్ధులకు అన్నదానం

కనిగిరి, మేజర్‌న్యూస్: సి.ఎస్.పురం మండలంలోని బొంతవారిపల్లి గ్రామానికి చెందిన దుగ్గా జయమ్మ వర్ధంతి సందర్భంగా దుగ్గా రాజశేఖర్ రెడ్డి సతీమణి సరళారెడ్డి సహకారంతో శుక్రవారం కనిగిరి పట్టణంలోని వాసవీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. వృద్ధులకు అన్నదానం చేసిన సరళా రెడ్డి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో కలకాలం చల్లగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ వాసవీ వృద్ధాశ్రమం నిర్వాహకులు తెలిపారు.

# తహసీల్దార్‌లకు ప్రశంసల జల్లు కురిపించిన కలెక్టర్

పొదిలి, మేజర్‌న్యూస్ :సార్వత్రిక ఎన్నికల విజయవంతం చేసినందుకు పొదిలి మరియు కొనకనమిట్ల తాసిల్దార్లు మహమ్మద్ జియా, షేక్ షాజీదా లను అభినందించారు కలెక్టర్ దినేష్ కుమార్. ఒంగోలు కొత్తపట్నం రోడ్ లోని ఓ గార్డెన్లో ఆత్మీయ సమావేశంలో పొదిలి మరియు కొనకనమిట్ల తాసిల్దార్లు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ దినేష్ కుమార్ విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు ప్రజల సమస్యలపై ఎప్పుడు అందుబాటులో ఉండాలని ఇలాగే మంచి పేరు తెచ్చుకోవాలని ఇరువురి తాసిల్దారులను అభినందించి ప్రశంసల వర్షం కురిపించారు కలెక్టర్ దినేష్ కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు పలువురు ప్రభుత్వ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ స్కూల్ బస్సులపై కొరడా

## పొదిలిలో పలు కేసులు నమోదు

పొదిలి, మేజర్‌న్యూస్ : సరైన పత్రాలు లేని వాహనాలపై కేసు నమోదు చేశారు దర్శి రవాణా శాఖ అధికారి రవికుమార్ శుక్రవారంపొదిలిలోని పలు ప్రైవేట్ పాఠశాలలు బస్సులను తనిఖీ చేసారు. ఫిట్నెస్ లేని టాక్స్ కట్టకుండా తిరుగుతున్న పలు స్కూల్ బస్సులపై కేసు నమోదు చేసి 90,000 జరిమానా విధించినట్లు దర్శి రవాణా శాఖ అధికారి రవికుమార్ తెలిపారు. సరైన పత్రాలు లేని స్కూల్ బస్సులను ఇతర వాహనాలపై కేసు నమోదు చేసే పరిస్థితి తెచ్చుకోవద్దని వాహనదారులకి దర్శి రవాణా శాఖ అధికారి రవికుమార్ హేచ్చరించారు. అలా కాదని నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకొని జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు దర్శి రవాణాశాఖ అధికారి రవికుమార్ ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



# ఆలిండియా 253 ర్యాంకు సాధించిన గణేష్

పొదిలి, మేజర్ న్యూస్ : ఐఐటి పరీక్షల్లో ఆలిండియా 253వ ర్యాంకు సాధించరు పొదిలికి చెందిన డి గణేష్ అనే విద్యార్థి విశ్వనాథపురం సెంటర్లో పవన్ మెడికల్ షాప్ దగ్గర భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు.డి గణేష్ మరియు తల్లిదండ్రులను అభినందించారు ప్రముఖ న్యాయవాది వరికుటి నాగరాజు, నాగేశ్వరరావు, ఆర్ఎంపి వైద్యులు భాస్కరరావు, టీవీ షోరూం అధినేత హరిబాబు పొదిలి పట్టణ ప్రజలు ఈ సందర్భంగా విద్యార్థి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నా తనయుడు ఐఐటీ లో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించినందుకు మాకు గర్వంగా ఉందని విద్యార్థి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



# పాఠ్య పుస్తకాలు పంపిణీ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పరిధిలోని అక్కాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు భవనం బద్రిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో పి.యం.సి చైర్మన్ పి.వి.సుబ్బారావు, కమిటి సభ్యులు బి.శివ ప్రసాద్ రావు పాల్గొని 2024-25 విద్యా సంవత్సరంలో కొనసాగుతున్న విద్యార్థులకు ఈ పాఠ్యపుస్తకాలను



అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే ప్రతి విద్యార్థికి ఉచితంగా బైలింగ్యువల్ పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ తదితరములను తొలివిడత ప్రభుత్వం అంజేసిందని పుస్తకాల వినియోగంలో విద్యార్థులు జాగ్రత్తగా నీటుగా చూసేందుకు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కె.శ్రీనివాస రావు, జయరావు, శ్రీనివాసరెడ్డి, బాలసుబ్రమణ్యం, అనూరాధ, అంజమ్మ, కరీమున్నిసా బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాలకొండకు పాదయాత్రగా టిడిపి నాయకులు, కార్యకర్తలు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావు ఘనవిజయం సాధించిన సందర్భంగా ఆయన సతీమణి సౌజన్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఐఎన్ఆర్ అభిమానులు శుక్రవారం మాలకొండకు పాదయాత్ర చేపట్టారు. ఎమ్మెల్యే స్వగ్రామం వలేటివారిపాలెం మండలం బడేవారిపాలెం నుంచి ఈ మధ్యాహ్నం పాదయాత్ర మొదలుకాగా ఎమ్మెల్యే సతీమణి సౌజన్య కుమారులు అవినాష్, సందీప్, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.పాదయాత్ర సందర్భంగా బడేవారిపాలెం, ఎస్సీ కాలనీ, పోకూరు, పోలినేనివారి పాలెంలో ప్రజలు హారతులు పట్టారు. ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. కందుకూరు పట్టణానికి చెందిన





ఆర్యవైశ్యులు, ఇంకా పలువర్గాలకు చెందిన వారు సౌజన్యను కలిసి కొంత దూరం పాదయాత్రలో నడిచారు. మధ్యలో బడేవారిపాలెం, పోకూరు గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సౌజన్య ఇతర నాయకులు పూలమాలవేసి నివాళు లర్పించారు. మహిళలు, యువకులు తెలుగుదేశం పార్టీ పాటలకు డ్యాన్సులు వేస్తూ హుషారెత్తించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత కందుకూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించినందుకు, తామంతా కాలినడకన మాలకొండ వెళ్లి శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నట్లు చెప్పారు. ప్రజలందరి ఆశీర్వాదంతో ఇంటూరి నాగేశ్వరరావు రికార్డు మెజారిటీతో గెలుపొందారని, అలాగే రాబోయే ఐదేళ్లలో ప్రజలు మెచ్చేలా పరిపాలించేందుకు దేవుడి ఆశీర్వాదాలు కోరుకుంటున్నట్లు తెలిపారు.

# అంగన్‌వాడీ బడిబాట నిర్వహణ

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడి సెంటర్ దూబగుంట 1 లో అంగన్వాడి బడిబాట కార్యక్రమం కార్యకర్త నల్లపు మాధవి ఆధ్వర్యంలో నిర్వహించినారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని రాధా హాజరైనారు, చిన్నపిల్లలను అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ, గ్రామంలో ర్యాలీ నిర్వహించినారు. కార్యక్రమంలో అంగన్వాడి చిన్నారుల తల్లులు కూడా పాల్గొన్నారు.

# గ్రూపు యాక్సిడెంట్ గార్డ్ పాలసీపై అవగాహన

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగండ్లలో స్థానిక తపాల శాఖ ఆధ్వర్యంలో గ్రూప్ యాక్సిడెంట్ గాడ్ పాలసీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు ఐపిపిడి మేనేజర్ ప్రజ్జుల్వా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ పాలసీ చేసుకున్నందువల్ల ప్రమాదశాత్తు మరణ సంభవిస్తే 10 లక్షలు ఇన్సూరెన్స్ ఇస్తారని ఆమె తెలిపారు. సంవత్సరంలోనికి 500 రూపాయలు కట్టితే 10 లక్షలు ఇన్సూరెన్స్ 750 కడితే 15 లక్షలు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ఆమె అన్నారు. ఈ పాలసీ తీసుకున్న వారికి ఏడాదిలోపు మరణం శాశ్వత పూర్తి వైకల్యం శాశ్వత సంపూర్ణమైన వైకల్యం ప్రమాదశాత్తు అంగ విచ్ఛేధనం, పక్షపాతం ఆకస్మిక వైద్య ఖర్చులు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఓలు రామారావు, ప్రతాప్, రమణ, స్థానిక ఎస్‌పిఎం మూసాని శశిధర్ రెడ్డి, మండలంలోని బీపీఎంలు తదితరులు పాల్గొన్నారు. ఈ మేళాలో సుమారు 40 మంది పాలసీలు తీసుకున్నట్లు వారు తెలిపారు.



# ఎమ్మెల్యే ఉగ్రకు యుటిఎఫ్ అభినందనలు

కనిగిరి, మేజర్‌న్యూస్: టీడీపీ తరపున ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిని కనిగిరి ప్రాంతీయ మండలాల పరిధిలోని యూటీఎఫ్ నాయకులు షేక్ ఖాజరహంతుల్లా, టి.రమణారెడ్డి జిల్లా కార్యదర్శులు, ఎం.రాము, ఏ.పోతులురయ్య నాయకత్వంలో కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రాథమిక విద్యావ్యవస్థను బలహీన పరిచే 117 ఉత్తర్వులను రద్దు చేసి ప్రీ ప్రైమరీ ప్రాథమిక విద్యను, ఆప్పర్ ప్రైమరీ, సెకండరీ విద్యను విడిగా ఉంచి ఆయా పాఠశాలల్లో పోస్టులు భర్తీ చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు “అమ్మ వడి” అందించేలా చర్యలు తీసుకుంటే ప్రభుత్వ విద్యారంగం బాగుపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు మీగడ వేంకటేశ్వర రెడ్డి, వి.మాలకొండరెడ్డి, కే.కృష్ణ మూర్తి, నరసింహ, మల్లిఖార్జున, మాల్యాద్రి, సుబ్బారెడ్డి, బ్రహ్మయ్య, శేషారెడ్డి, ఏసుబాబు, రమేష్, రామచంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్‌ను కలసిన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు సబ్ కలెక్టర్ జి.విద్యాధరిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం సబ్‌కలెక్టర్ ఛాంబర్‌లో ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కందుకూరు అభివృద్ధి, పురపాలక సంఘంలో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఏఎంసి టి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, ముచ్చు శ్రీను తదితరులు ఉన్నారు.

# చిన్న గుడిపాడులో నగదు, బంగారం చోరీ



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న గుడిపాడు గ్రామంలో బుధవారం రాత్రి దొంగతనం జరిగింది. దొనకొండ ఏఎస్ఐ కే.శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ప్రకారం చిన్న గుడిపాడు గ్రామానికి చెందిన చౌదల కృష్ణారెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి ఇంట్లో బుధవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు బీరువా పగలగొట్టి అందులో ఉన్న 50వేల నగదు బంగారు నాన్ తాడు దొంగలించడం జరిగింది. సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కే.శ్రీనివాసరావు తెలిపారు.



# చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు విభిన్న ప్రతిభావంతులకు రూ.6వేలు పెంచుతూ వృద్ధులకు రూ.4వేలు పెంచుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే సంతకం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి గోనుగుంట్ల కోటేశ్వరరావు సూచన మేరకు సందు వెంకట్రావు ఆధ్వర్యంలోపాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఎస్.సబితమ్మ, రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత నాయకులు రవి నాయుడు, నారా ప్రశాంత్, డూండీ రాజేష్, తెలుగు యువత నాయకులు పులగల బాలు, విభిన్న ప్రతిభావంతుల విభాగ రాష్ట్ర కార్యదర్శి సందు వెంకట్రావు, పూసల ఓబయ్య, ఎనుముల ఏడుకొండలు, ఎస్‌కే బాషా తదితరులు పాల్గొన్నారు.

# బాపట్లకు అవినీతి లేని పాలన అందిస్తా

## ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:బాపట్ల నియోజకవర్గ ప్రజలకు ఎన్నిసార్లు ధన్యవాదాలు తెలిపిన వారి రుణం తీర్చుకోలేనని ఎమ్మెల్యే నరేంద్రవర్మ. అన్నారు. తెదేపా కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు మొదలైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి అనంతరం నారా చంద్రబాబు నాయుడు 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి మెగా డీఎస్సీ ఫైల్‌పై తొలి సంతకం, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తూ ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుపై రెండో సంతకం, సామాజిక పింఛన్లు రూ.4వేలకు పెంచుతూ మూడో సంతకం, ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు పునరుద్ధరిస్తూ నాలుగో సంతకం, యువతలో నైపుణ్యాలు గుర్తించి వారికి బంగారు భవిష్యత్తు అందించేందుకు స్కిల్ సెన్సస్ అయిదో సంతకం చేశారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలన సాగుతుంది అని తెలియజేశారు.మేము ఎవరి జోలికి వెళ్లాలనుకోవటం లేదు మా జోలికి వస్తే ఎవరిని క్షమించేది లేదు గత విషయాలు ఏమి పట్టించుకోవాలి అనుకోవటం లేదు. ఇప్పటి నుంచి ఎవరైనా మాపై అనవసరంగా విమర్శలు చేస్తే ఉపేక్షించేది లేదు.బాపట్ల మున్సిపాలిటీలో ఉద్యోగులను ప్రక్షాళన చేస్తా బాపట్లకు అవినీతి లేని నీతివంతమైన పాలన అందిస్తా.బాపట్లలో ఇష్టానుసారంగా పెట్టిన ఫ్లెక్సీలను తొలిగిస్తా.. ఫ్లెక్సీల వల్ల వాహనదారులకు ఇబ్బందులు రాకూడదు.సమస్య ఏదిఉన్నా నేరుగా నాదృష్టికి తీసుకురండి పరిష్కరించుకుందామని అన్నారు.

# నూతన హంగులతో రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తాం

## బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్



బాపట్ల మేజర్‌న్యూస్: రైల్వే ప్రయాణికులకు సురక్షమైన ప్రయాణం అందించడంతో పాటు నూతన అంగులతో నిర్మిస్తున్న రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు నూతన సదుపాయాలు కల్పిస్తామని బాపట్ల ఎంపీ తన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన రైల్వేస్టేషన్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు చేసే సమయంలో రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం పై విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో రైల్వే అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతనంగా నిర్మిస్తున్న రైల్వే ప్లాట్ ఫాం పనులు పరిశీలించి ప్రయాణికుల నడకకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే పరిష్కరించాలని బాపట్ల రైల్వే స్టేషన్ మాస్టర్ కాజోడ్ మాల్ మీనాకు, సిబ్బంది నరేష్ కుమార్ కు సూచనలు చేశారు. బాపట్ల జిల్లా కేంద్రంగా ఉన్న రైల్వేస్టేషన్లో అనేక ఎక్స్‌ప్రెస్‌లు నిలుపుదల లేకపోవడంతో ప్రయాణికులు ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన ఆయన కేంద్ర రైల్వే శాఖ మంత్రితో మాట్లాడి అనేక ఎక్స్ప్రెస్ రైలులు బాపట్లలో నిలుపుదల చేసేందుకు తన వంతు కృషి చేస్తానని, ప్రధానంగా బాపట్ల నుండి ప్రభుత్వ అధికారులు రైల్వే మార్గం ద్వారా గుంటూరు, చీరాల, విజయవాడకు అధికంగా వెళ్తున్నారని వీరందరి కోసం ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్‌ను బాపట్లలో ఆపేందుకు ప్రయత్నం చేస్తానని ప్రయాణికులకు హామీ ఇచ్చారు. గతంలో మూడు ప్లాట్ఫారంతో కూడిన రైల్వే స్టేషన్ ప్రస్తుతం ఐదు ప్లాట్ఫాములు గా అభివృద్ధి చెందిందని అన్ని ప్లాట్ఫామ్ లు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తీసుకువస్తామని, రైల్వేస్టేషన్ లో నూతన లైటింగ్ విధానం, మంచినీరు,లిఫ్టు అందుబాటులోకి తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా పారిశుద్ధ్యం లోపం ఎక్కడా లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.టికెట్ వెండింగ్ మిషన్ వద్ద సిబ్బందిని అడిగి దాని పని విధానాన్ని సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట దప్పలపూడి రామ్మోహన్,,పెద్ది సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

# దామచర్లకు ఉద్యోగ సంఘ నేతలు అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌ను వివిధ ఉద్యోగ సంఘ నేతలు కలిశారు. ఒంగోలులోని జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్షులు, ఏపీజేఏసీ అమరావతి ఛైర్మెన్, జిల్లా ఏపీజేఏసి మహిళా వింగ్, విఆర్వో, వీఆర్ఏ సంఘం, జిల్లా నల్గవతరగతి ఉద్యోగుల సంఘం ఆధ్యర్యంలో దామచర్లను కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలను తెలియ జేశారు. శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్‌విఎస్ కృష్ణ మోహన్, కలెక్టరేట్ అధ్యక్షులు వూతకోలు శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి దానియేలు, కాశీ, రామనారాయణరెడ్డి, డేవిడ్, సిహెచ్ కృష్ణమోహన్, ప్రశాంత్, మహిళవిభాగం అధ్యక్షులు జయలక్ష్మి, సెక్రటరీ శ్రీదేవి, కోమటి గుంట వెంకటేశ్వర్లు,కార్యవర్గసభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.



# రక్తదానం చేయండి...ప్రాణ దాతలుకండి



జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ

ప్రపంచ రక్తదాన దినోత్సవ వేడుకలు, కలెక్టరేట్‌లో రక్తదాన శిబిరం

ఎక్కువ సార్లు రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆరోగ్యవంతులందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్లోని స్పందన హాలులో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో కలెక్టరేట్, మున్సిపల్ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, మెడికల్ షాపుల సిబ్బంది, బ్యాంకు ఉద్యోగులు వందమందికి పైగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఎక్కువ సార్లు రక్తదానం చేసిన వారికి ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారికి మనం ప్రాణం పోసిన వారమవుతామని అన్నారు. ఈదిశగా ప్రజలకు చైతన్యం కల్పించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా జిల్లాలో బ్లడ్ బ్యాంకును కూడా ఆధునీకరిస్తామని చెప్పారు. రక్తదానం చేసిన వారిలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీకాంత్, ఇతర ఉద్యోగులు ఉన్నారు. రక్తదానం చేసిన డిఆర్ఓ ఆర్. శ్రీలత కుమారుడు యశ్వంత్‌ను జాయింట్ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓతో పాటు డి.ఎం.హెచ్.ఓ సురేష్ కుమార్, రెడ్ క్రాస్ చైర్మన్ ప్రకాష్ బాబు, వైస్ చైర్మన్ వెంకటేశ్వరెడ్డి, ట్రెజరర్ రాఘవయ్య, బ్లడ్ బ్యాంకు కన్వీనర్ మంగళగిరి నరసింహారావు, దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

# తరగతుల వారీగా ఉపాధ్యాయులకు బాధ్యతలు కేటాయించాలి





## జెడ్పీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఈవో సుభద్ర

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పాఠశాల నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండి, ఉపాధ్యాయులుకు తరగతుల వారీగా బాధ్యతలు కేటాయించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని డి.సుభద్ర తెలిపారు. గురువారం కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు ఉన్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. హై స్కూల్ ఆవరణలో ఉన్న పాఠ్యపుస్తకాల స్టాక్ పాయింట్‌ను పరిశీలించి ఎంఈఓలకు సూచనలు ఇవ్వడం జరిగింది.

అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి పాఠశాల నిర్వహణ పట్ల పలు సూచనలు ఇచ్చారు. ఎస్ఎంసి మీటింగ్ నిర్వహించి, తల్లిదండ్రులచే సమక్షంలో పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేయాలన్నారు. తరగతులు భారీగా ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించాలన్నారు. వర్క్ లోడ్ డివైడ్ చేసుకోవాలని ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకోవాలని తెలిపారు జిల్లాలోని అత్యధిక విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలను విద్య పథంలో నడిపించే విధంగా చూడాలని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవికి సూచించారు. మూమెంట్ రిజిస్టర్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఎంఈఓల సమక్షంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను ప్రధాన ఉపాధ్యాయులు ఎం.శ్రీదేవి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ1 తులసి కుమారి, ఎంఈఓ 2 పద్మావతి ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవి, స్టాఫ్ సెక్రటరీ హరి బాబు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరి నిలయునికి మేల్ చాట్ వస్త్రాల సమర్పణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఆలయ కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు ఇందిరా దేవి దంపతులు శుక్రవారం మేల్ చాట్ వస్త్రాలను భక్తి శ్రద్ధలతో సమర్పించారు. మేల్ చాట్ వస్త్రాలను సమర్పించిన సివి రామకృష్ణారావు, ఇందిరాదేవి దంపతులకు ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**15 నుండి శ్రీగిరి బ్రహ్మోత్సవాలు...**

శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 28 వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 15 వ తేదీ శనివారం నుండి ప్రారంభమై 19వ తేదీ వరకు జరుగనున్నాయి. శనివారం సాయంత్రం శ్రీగిరి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో ఆచార్య వరణం, విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, మేదినీ పూజ, మృత్సంగ్రహణం, అంకురార్పణ,వాస్తు హోమం,ధ్వజ దండ,ధ్వజపట గరుడ ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహిస్తారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్యనిర్వహణ ధర్మకర్త సివి రామ కృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీకుమారి కోరారు.

## చేగువేరా స్ఫూర్తి నేటికీ అనుచరణీయం



కందుకూరు, మేజర్‌న్యూస్: గెరిల్లా పోరాట సిద్ధాంత రూపకర్త, క్యూబన్ విప్లవోద్య మంలో పనిచేసి ప్రపంచ వ్యాప్తంగా విప్లవ భావాలను, విప్లవ సంస్కృతిని విస్తృ తంగా వ్యాప్తి చేసిన యోధుడు చేగువేరా 96వ జయంతి సందర్భంగా బుద్ధ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పాలపిట్ట దీర్ఘకావ్య రచయిత ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ చేగువేరా విద్యార్థి దశలోనే లాటిన్ అమెరికా అంత పర్యటించి పేదలు వారి కష్టాలను, వారి జీవితాలను చూసి చలించిపోయి సమ సమాజం వైపు అడుగులు వేశారన్నారు. పెట్టుబడిదారీ దోపిడి విధానం, వలసవాదం, సామ్రాజ్యవాద దౌర్జన్యాలు ఫలితమే పేదరికం,జాతుల మధ్య వివక్షతలు, ప్రజల మధ్య అంతరాలుగా ఉన్నాయని భావించి పేదల విముక్తి కోసం వారి పక్షాన పోరాడారన్నారు. కార్యక్రమంలో దమ్మ చక్ర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉపాసకులు గాండ్ల హరిప్రసాద్, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ కార్యదర్శి చనమాల కోటేశ్వరరావు ప్రకాశం నెల్లూరు సంయుక్త జిల్లాల ఉపాధ్యక్షుడు చేవూరు దుర్గాప్రసాద్, బహుజన నాయకుడు ముతకాని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. ముందుగా చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## మాతృభాషా పరిరక్షణ మనందరి బాధ్యత



దర్శి, మేజర్‌న్యూస్: మన ఊరు, మన బడి, మన మాతృభాషా ప్రాధాన్యత కాపాడుట ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉపాధ్యాయులు అన్నారు. దర్శి నగర్ పంచాయతీ పరిధిలోని కురిచేడు రోడ్డులో గల చెట్టు కింద గల బడి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలో కంటే ప్రభుత్వ పాట శాలలో ధీటుగా సదుపాయాలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు బాషాతో పాటు ఇంగ్లీష్ కూడా బోడించటం జరుగుతుంది అన్నారు. క్వాలిఫైడ్ ఉపాధ్యాయులతో బోధించటం జరుగుతుందిఅన్నారు. విద్యా ప్రముఖ్యత వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండారు వెంకటేశ్వర్లు, బైరెడ్డి ఆంజనేయులు, ఏలియా, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న చంద్రబాబుకు పీఎల్టీయు కృతజ్ఞతలు



కనిగిరి, మేజర్‌న్యూస్: గత ఎన్నికల ప్రచారంలో అధికారంలోకి వచ్చిన వెంటనే టీచర్ పోస్టులు భర్తీ చేయడం కోసమే మొదటి సంతకం చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే మొదటి సంతకం డీఎస్సీ నోటిఫికేషన్ పైన పెట్టి లక్షల మంది ప్రైవేటు టీచర్లు, లెక్చరర్స్ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న టీచర్స్ పోస్టుల భర్తీ చేస్తున్నందుకు ఎన్డీఏ ప్రభుత్వానికి ముఖ్యం గా నారా చంద్రబాబు నాయుడుకు పిఎల్టియు జిల్లా అధ్యక్షులు పొలిచర్ల రషీద్ కృత్ణతలు తెలియ జేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఎన్నిసార్లు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం వినతి పత్రాలు, నిరసన కార్యక్రమాలు చేసిన జగన్మోహన్ రెడ్డి ఏమాత్రం స్పందించకుండా డీఎస్సీ నోటిఫికేషన్ నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఎన్నికల ముందు తూతూ మంత్రంగా 6000 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకపోవడం వల్ల లక్షల మంది నిరుద్యోగులు నిరాశ చెంది ఆయన ఓటమికి మరియు ఎన్డీఏ పార్టీ గెలుపుకు ఎంతో కృషి చేశారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ పోస్టుల సంఖ్యను పెంచాలని, వివిధ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న పార్ట్ టైం, ఔట్సోర్సింగ్ కాంటాక్ట్‌లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ తరపున విజ్ఞప్తి చేశారు.

## బక్రీద్ పర్వదినానికి ముస్తాబయిన ఈద్గా

పొదిలి మేజర్ న్యూస్:త్వరలో బక్రీద్ పర్వదిన సందర్భంగా శుక్రవారం ఈద్గా దగ్గర తెల్లవారుజామున పొదిలి నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులతో శుభ్రం చేయించారు. కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి కులమతాలకతీతంగా ఏ పండగ వచ్చినా పారిశుధ్య పనులు చేయడంలో కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ముందుంటారని పలువురు అన్నారు. కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి విధుల తీరుపై అభినందనల ప్రశంసల వర్షం కురిపిస్తున్నరు పొదిలి పట్టణ ప్రజలు తదితరులు.

# చందలూరులో మంత్రి గొట్టిపాటికి ఘన స్వాగతం

### బెల్లంకొండ దశరథరామయ్యకు మంత్రి గొట్టిపాటి నివాళి





పంగులూరు, మేజర్ న్యూస్: విద్యుత్ శాఖ మంత్రిగా పదవిని చేపట్టి తొలిసారిగా మండలంలోని చందలూరు విచ్చేసిన రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు చందలూరులోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు ఘన స్వాగతం పలికారు. గొట్టిపాటి పై పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. గొట్టిపాటిని అభినందించడానికి అత్యధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలో ర్యాలీగా తరలివెల్లి రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి గొట్టిపాటి టెంకాయలు కొట్టారు. మహిళలను వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.మండలంలోని నాయకులు కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు గొట్టిపాటిని కలిసి అభినందనలు తెలియజేశారు.

### దశరథరామయ్యకు గొట్టిపాటి నివాళి

చందలూరు పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ నాయకుడు స్వర్గీయ బెల్లంకొండ దశరథ రామయ్యకు రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం మధ్యాహ్నం చందలూరు గ్రామంలోని దశరథ రామయ్య ఇంటికి చేరుకున్న గొట్టిపాటి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ దసరథరామయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ చందలూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి దశరథ రామయ్య ఎంతో కృషి చేశాడని ఆటుపోట్లను తట్టుకొని పార్టీని నిలబెట్టడంలో ఆయన కృషి మరువలేనిది అన్నారు. తనకు చాలా కాలం నుండి దశరథరామయ్యతో పరిచయం ఉందని నిజాయితీ,నిబద్ధత గల వ్యక్తిగా, ఆయన పని చేశారని చెప్పారు. దశరథ రామయ్య ఎంతో ఆదర్శవంతమైన వ్యక్తిని కొనియాడారు. ఆయన కుటుంబానికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కరి వెంకట సుబ్బారావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు,పార్టీ నాయకులు పెంట్యాల రాధాకృష్ణ, పెంట్యాల రామలింగస్వామి, పార్టీ సీనియర్ నాయకులు చింతల సహదేవుడు, పార్టీ అధికార ప్రతినిధి గుర్రం ఆదిశేకర్, బొరెడ్డి ఓబుల్ రెడ్డి, మాగులూరి రమేష్ బాబు, మాజీ సర్పంచ్ ఉన్నం రవి, జాగర్లమూడి సుబ్బారావు (జెకెసి), గరిమిడి జగన్ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ గుడికి పాదయాత్రగా తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు

పంగులూరు, మేజర్ న్యూస్: రాష్ట్రంలో భారీ మెజారిటీతో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ అయినా సందర్భంగా ముప్పవరం నుండి విజయవాడ లోని కనకదుర్గ అమ్మవారి గుడికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గౌడ సంఘం నాయకులు పాదయాత్ర చేపట్టారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలవేసి



నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని అన్నారు. విద్యుత్ శాఖ మంత్రిగా పదవిని చేపట్టిన గొట్టిపాటి రవికుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో దుర్గ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లుతుందని ఏడుకొండలు అన్నారు.ముప్పవరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రౌతు వీరాంజనేయులు, యార్లగడ్డ సాంబశివరావు,ఇంటూరి వీరాంజనేయులు, తాత శ్రీను ,మోహన్ కృష్ణ, హర్ష, దుర్గ, దాసరి యుగంధర్, నరేంద్ర అద్దేపలి సుబ్బారావు, పున్నారావు, జనసేన సైనికుడు తరుణ్ తదితరులు విజయవాడ కనకదుర్గ అమ్మవారి దేవాలయం కు పాదయాత్రగా తరలి వెళ్లారు.

## ప్రజాస్వామ్యానికి చట్టబద్ధ పాలన ప్రాణవాయువు

**భూ హక్కు చట్టాన్ని రద్దు చేసిన చంద్రబాబుకు 'బత్తుల' కృతజ్ఞతలు**



అద్దంకి, మేజర్ న్యూస్: ప్రజాస్వామ్యానికి చట్టబద్ధ పాలనే ప్రాణవాయువు అని ప్రముఖ న్యాయవాది బత్తుల రామకోటయ్య అన్నారు. భూయాజమాన్య హక్కు చట్టాన్ని (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్) రద్దుచేస్తు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన వెంటనే 2 వ సంతకం చేయడం పై జిల్లా వ్యాప్తంగా ఉన్న న్యాయవాదులు మరియు రైతులకు న్యాయం చేకూరుతుందని న్యాయవాది బత్తుల రామకోటయ్య అన్నారు. నాడు ప్రజల చిరాస్తులకు ఈచట్టంతో ముప్పు ఉందని ముందుగానే పసిగట్టిన తెలుగుదేశం పార్టీ న్యాయవిభాగం బాపట్ల జిల్లా వ్యాప్తంగా 90 రోజులు పోరాటం చేసి ప్రజలలో చైతన్యం తీసుకురావడం జరిగిందన్నారు. అంతేకాకుండా కోర్టు విధులను బహిష్కరించడంతో పాంటు నిరసన కార్యక్రమాలను కూడా జిల్లా అధ్యకులు రామకోటయ్య ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు. న్యాయవాదుల విజ్ఞప్తిని రాష్ట్ర ప్రజలకు జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నుంచి ప్రమదం పొంచి ఉందని గ్రహించిన తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే తన 2వ సంతకాన్ని జగన్ తీసుకువచ్చిన నల్ల చట్టాన్ని రద్దు చేస్తు నిర్ణయం తీసుకున్నందుకు బాపట్ల తెదేపా జిల్లా న్యాయవిభాగం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తు హర్షం వ్యక్తం చేస్తున్నానని బత్తుల రామకోటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల ఆకాంక్షను న్యాయవాదుల సిమాండ్లకు అనుగుణంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజాస్వామ్యం పట్ల ఆయనకున్న భావం అర్థం అయిందన్నారు.

# బలిగొన్న ఈత సరదా

### విషాదాంతమైన పుట్టినరోజు పార్టీ

### తల్లిదండ్రులు ఆశలు ఆవిరి





దర్శి, మేజర్‌న్యూస్: అందివచ్చిన కొడుకులు తమకు ఆసరాగా నిలుస్తరన్నా తల్లిదండ్రులు ఆశలు ఆవిరి అయ్యాయి. దీనితో రెండు గ్రామాలలో ని ప్రజలు శోక సముద్రంలో మునిగి పోయారుపోలీసులు తెలిపిన కధనం మేరకు దర్శి మండలంలోని శివ రాజ్ నగర్ వద్ద గల చెరువులో గురువారం సాయంత్రం ఈతకు దిగారు. వారి ఈత సరదా ఇద్దరిని బలికొంది. లంకోజానపల్లికి చెందిన బొందల నవీన్ (16) కొనకన మిట్ల వాగుమడుగు గ్రామం నకు చెందిన వసంత పురం చందు ఇరువురు స్నేహితులు. చందు శుభాకార్యంనకు ఆహ్వానించేందుకు లంకోజానపల్లికి వచ్చాడు. ఇదే క్రమంలో నవీన్ స్నేహితుడు పుట్టినరోజు వేడుకలకు చందు కూడా వెళ్ళాడు. ఎన్.ఎ.పి చెరువు వద్ద జరిగిన పుట్టినరోజు వేడుకలలో పాల్గొగోన్నారు. మిగతా స్నేహితులు ఇంటికి బయలు దేరి వెళ్లారు. నవీన్, చందు తమ దగ్గర ఉన్నా సెల్ ఫోన్ గట్టుపై ఉంచి చెరువులోకి దిగారు. లోతు ఎక్కువగా ఉండటంతో మునిగి పోయారు. ఇంటికి ఎంత సేపుకు ఇంటికి రాక పోవటంతో మృతులు బంధువులు వెతకారు. ప్రయోజనం లేక పోవడంతో వారి వద్ద ఉన్నా ఫోన్‌లకు ఫోన్ చేయగా స్పందన లేదు. వారి స్నేహితులు అడగగా తాము పార్టీ చేసుకొని ఇంటికి వచ్చామని తెలపగా శుక్రవారం ఉదయం చెరువు వద్దకు వెళ్లి చూడగా విగత జీవులుగా నీళ్ల మీద తేలి ఆడుతున్నారు. చెరువు వద్ద సంద్రంతో నిండి పోయింది. ఘటన స్థలని ఎస్ఐ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. బొందల బాల సౌరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

రేపల్లె, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచడంలో తొలి సంతకాలు చేసిన ఘనత డైనమిక్ లీడర్ విజనరీ కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కిందని టిడిపి రాష్ట్ర చేనేత విభాగం రాష్ట్ర నాయకులు జి.వి.నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధన్యవాదాలు కార్యక్రమంలో జీవి మాట్లాడుతూ మెగా డిఎస్సిపై సియం చంద్రబాబు తొలి సంతకం చేసి డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు ఊరట కల్పించారని అన్నారు. సామాజిక భద్రతా పెన్షన్లతో వృద్ధులు, వికలాంగులకు ఎంతగానో మేలు జరుగుతుంద న్నారు.అన్నా క్యాంటీన్ల ప్రారంభం, యువత ఉపాధి మెరుగుదల కోసం తీసుకుంటున్న చర్యల్ని అభినందించారు.మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే ఐదు హామీలను నెరవేరుస్తూ సీఎం చంద్రబాబు సంతకాలు చేసి మాట నిలబెట్టుకున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జిపి రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంపై వృద్ధులు, వికలాంగులు, పేద ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. 4వేల రూపాయల పింఛను హామీతో పాటు అన్న క్యాంటీన్లను తెరవడం శుభ పరిణామన్నారు.అన్న క్యాంటీన్లు తెరవడం వల్ల పేద వారి బాధలు తప్పుతాయన్నారు. రాష్ట్రంలో మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేయడం అభినందనియమని అన్నారు. గత ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను వంచించిందన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మెగాడీఎస్సీపై తొలి సంతకం చేయడంతో ఏపీ



వ్యాప్తంగా నిరుద్యోగుల్లో ఆనందం వెల్లివిరుస్తోందని అన్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రైతుల సమక్షంలో రెండో సంతకం చేశారని సామాజిక పెన్షన్లు రూ.4వేలకు పెంపు ఫైల్‌పై మూడో సంతకం అన్నక్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగో సంతకం, స్కిల్ సైన్సెస్ ఫైల్‌పై విద్యార్థుల సమక్షంలో ఐదో సంతకాన్ని చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో డీఎస్సీ ద్వారా ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని ఇతర ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నల్లూరి అజయ్ కుమార్, తాడిపత్రి మల్లికార్జున రావు, నాగమల్లేశ్వరరావు, దున్న జయప్రద, శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు వేతనాలు విడుదల చేయాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఉపాధి కూలీలకు అందించే కూలివేతనాలను వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.ఆగస్టీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం వేమూరులో ఉపాధి కూలీలుపని చేసే ప్రదేశాన్ని సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పని చేసిన 15 రోజుల లోపు ఉపాధి వేతనాలు ఇవ్వాలని చట్టం చెబుతుంటే పని చేసిన 5 వారాలు గా వేతనాలు విడుదల లేదని ఆరోపించారు. వేమూరులో 600ల మంది పని చేసే ఉపాధి కూలీలుంటే కేవలం 50 మంది కి మాత్రమే పని కల్పిస్తూ న్నారని ఇంచు మించు అన్ని గ్రామాల లోను ఇదే పరిస్థితి కనపడుతున్నదన్నారు.అదేమని అడిగితే పనులకు సంబంధించి పైనుండి అనుమతులు రాలేదని అనుమతులు వస్తే పని కల్పిస్తామని చెపుతున్నారని వర్కులకు అనుమ తులు రాక పోవడం సరియైనది కాదని జిల్లాలోని అన్ని మండలాలకు పనుల కు వెంటనే అనుమతులు వచ్చే విధంగా జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకొని కూలీ లందరికి పనులు కల్పించాలని అగస్టీన్ డిమాండ్ చేశారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: అవ్వా తాతలకు అందించే పెన్షన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగు వేల రూపాయలు పెంచినందుకు వేమూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట మేరకు జులై నెల నుంచి రూ 4 వేలు పెన్షన్ అందించడం జరుగుతుంద న్నారు,గతంలో 200రూపాయల పెన్షన్ వెయ్యి రూపాయలకు, వేయి రూపాయల పెన్షన్ 2000 రూపాయలకు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడు దేనని అన్నారు.రాబోయే రోజుల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా చంద్రబాబు నాయుడు పనిచేస్తారని గుర్తు చేశారు. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు,కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరిరావు,ఏరియా కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి,ఏపీఎం శోభన్ బాబు,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే నరేంద్రవర్మ చిత్రపటాలకు పాలాభిషేకం



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం ఎం వి రాజుపాలెం దండుబాట రోడ్డు మసీదు వద్ద కర్లపాలెం ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చెపిట్టిన వెంటనే పెన్షన్ 3000 నుంచి 4000 పెంచడంతో మహిళలు, వృద్ధులు పాలాభిషేకం చేసినట్లు ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష ,షేక్ ఇబ్రహీం ,షేక్ మస్తాన్ ,పఠాన్ మహబూబ్ ఖాన్ ,ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు ,పఠాన్ కరిముల్లా ,షేక్ హబీబ్ ,బహదూర్ బాష ,అట్ల సంజీవరెడ్డి ,పఠాన్ కరిమున్నిసా ,హబీ మున్నిసా ,షేక్ మహబా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా షాలేంరాజు జన్మదిన వేడుకలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గ్రేస్ ఫౌండేషన్ అధినేత,సామాజిక సేవా తత్పరుడు,ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకుడు ఖైతేపల్లి షాలెంరాజు జన్మదిన వేడుకలు నియోజకవర్గ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. అమృతలూరు మండలం మూల్పూరు,భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామంలో షాలెం రాజు అభిమానులు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పల్లె కోనలో షాలేంరాజుచే కేక్ కట్ చేఇంచి జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు పల్లికోన గ్రామానికి ఎంపీటీసీ దున్నా తిరుపతిబాబు, భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు వేజెండ్ల సతీష్,గ్రామ మాజీ సర్పంచులు రాయన ప్రసాదరావు,మండవ రామకోటేశ్వరరావు మరియు కొల్లాటి కుమారస్వామిలు షాలెం రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టిపాటి భాను గంగాధర్,వివిధ గ్రామాల సర్పంచులు, ప్రముఖులు ఆయన ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనాధ శరణాలయాల్లో, వృద్ధాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అత్తోట రమేష్,అనిల్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో రేపల్లె బార్ అసోసియేషన్ హర్షం

రేపల్లె మేజర్ న్యూస్: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అఖండ మెజార్టీతో గెలుపొందటమే కాక తమ మేనిఫెస్టోలో చెప్పిన విధంగానే అధికారం చేపట్టిన మొదటి రోజే ప్రజా వ్యతిరేక రైతు వ్యతిరేక చట్టమైన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పై సంతకం చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన వెంకట గోపాలరావు ఆధ్వర్యంలో న్యాయవాదులందరూ కోర్టు ప్రాంగణంలో మూకుమ్మడిగా హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రేపల్లె బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, న్యాయవాద గుమస్తాలు, తదితరులు పాల్గొన్నారు.




## నరేంద్రవర్మరాజు గెలుపుపై మొక్కులు తీర్చుకొన్న మహిళలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులుగా వేగేశన నరేంద్రవర్మ రాజులు గెలవాలని కర్లపాలెం మండలం పెదపులుగువారిపాలెం గ్రామ మహిళలు మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి మొక్కుకున్నారు.సీఎంగా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యేగా నరేంద్రవర్మరాజు విజయం సాధించడంతో శుక్రవారం మొక్కులు తీర్చుకొనేందుకు గ్రామం నుంచి మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయంకు పాదయాత్రగా వెళ్లారు.పాదయాత్రగా వెల్లుచున్న మహిళలను నరేంద్రవర్మరాజు కలసి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వికలాంగునికి మూడు చక్రాల స్కూటర్ అందజేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్



పంగులూరు, మేజర్ న్యూస్: దివ్యాంగులకు తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటుందని, వికలాంగుల ఫెంక్షన్ కూడా పెంపుదల చేసినట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.పంగులూరు మండలంలోని తూర్పు కొప్పెరపాడు గ్రామంలో గల నీలం హనుమంతరావు అనే వికలాంగునికి మూడు చక్రాల స్కూటర్ ను రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం అందజేశారు. హనుమంతరావుకు ఏడాదిన్నర క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోయింది. నడువలేని స్థితిలో ఉన్న హనుమంతరావు విషయం పార్టీ నాయకులు ఒకసారి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత మూడు చక్రాల స్కూటర్ను ఏర్పాటు చేద్దామని అప్పుడు రవికుమార్ హామీ ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం చందలూరు వెళుతున్నారు మంత్రి రవికుమార్ మార్గమధ్యంలో కొప్పెరపాడు లో ఆగి నీలం హనుమంతరావుకు మూడు చక్రాల స్కూటర్ను అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతరావు మంత్రి రవికుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లపూడి ఆంజనేయులు మాజీ సర్పంచ్ పెంట్యాల సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ కొప్పెరపాడు ఏరియా కోఆర్డినేటర్ ఎనికపాటి అశోక్ ,ఎనికపాటి సూరిబాబు, జాగర్లమూడి విష్ణు, రావూరి అశోక్, వై. స్టాలిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.